RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 237 శుక్రవారం, జనవరి 09 2026,   పేజీలు - 8   వెల : 3/-







## ఉపాధి హామీని రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో

# వలసలు పెరుగుతాయి

**హైదరాబాద్, జనవరి 8:**మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వెనక ప్రధాని నరేంద్ర మోదీ కుట్ర ఉందని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఆరోపించారు. పేదలపై కక్షతో ఈ పథకాన్నే మారుస్తారా అని ప్రశ్నించారు. నిబంధనల ముసుగులో ఈ పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారని తెలిపారు. మెజారిటీ ఉందని, చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ, పీఏసీ విస్తృతస్థాయి సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు.ఉపాధి హామీ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు : అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే ఒప్పుకోమని రేవంత్ రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయం ఇదేనన్నారు. ఉపాధి హామీ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఉపాధి హామీ పథకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఒకప్పుడు దొరల దగ్గర పేదలు వెట్టిచాకిరి చేస్తూ బతికేవారని, దేశప్రజలకు విముక్తి, స్వతంత్రాన్ని ఇచ్చి ఓటుహక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు.ఉపాధి హామీని రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగుతాయి : రేవంత్ రెడ్డి పేదలకు ఆర్థిక భద్రత : జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మొదట అమలు చేసింది తెలుగు రాష్ట్రాలేనని సీఎం తెలిపారు. ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గిపోయాయని అన్నారు. ఉపాధి



హామీని రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరిగితే కార్పొరేట్ కంపెనీలకు చవకగా కార్మికులు దొరుకుతారని వెల్లడించారు. కార్పొరేట్ కంపెనీలు ఉపాధి హామీ చట్టాన్ని రూపుమాపే కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. పేదలకు ఆర్థిక భద్రత కల్పించడానికి ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు.వీబీజీ రామ్‌జీ చట్టాన్ని తిరస్కరిస్తూ గ్రామసభలు తీర్మానించాలి : గతంలో వ్యవసాయంపై కుట్ర చేశారని, రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ చట్టాలు తయారుచేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పోరాటం వల్ల నల్ల వ్యవసాయ చట్టాలు రద్దు చేశారని తెలిపారు. పేదలను బానిసలుగా మార్చేందుకు నూతన చట్టం చేస్తున్నారని, పేదలకు వ్యతిరేకంగా వీబీజీ రామ్‌జీ చట్టం తీసుకొచ్చారని అన్నారు. వీబీజీ రామ్‌జీ చట్టం రద్దు చేసే వారికి పోరాటం చేస్తామని, వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అసెంబ్లీ తిరస్కరించిందని, వీబీజీ రామ్‌జీ చట్టాన్ని తిరస్కరిస్తూ గ్రామసభలు తీర్మానించాలని కోరారు.ఎస్ఐఆర్ వెనక పెద్ద కుట్ర ఉంది : 2024 ఎన్నికల్లో తమకు 400 సీట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు ప్రచారం చేశారని సీఎం గుర్తు చేశారు. బీజేపీకి 400 సీట్లు ఇచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసేవారని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా పేదల హక్కులు కాలరాయాలని చూశారని, కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారని విమర్శించారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడం వల్ల బీజేపీకి సీట్లు తగ్గాయని, బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని తెలిపారు. 400 సీట్లు రాకపోవడం వల్ల రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడిందని, రాజ్యాంగాన్ని మార్చలేకపోయారు కానీ వేరే రూపంలో హక్కులు కాలరాస్తున్నారని పేర్కొన్నారు.

## వీబీ-జీ రామ్ జీ చట్టానికి

# వ్యతిరేకంగా పోరాడాలి



**హైదరాబాద్, జనవరి8 :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా గ్రామ సభలు ఏర్పాటు చేద్దామని సూచించారు. (గురువారం) గాంధీ భవన్‌లో పీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. వందేమాతరం గీతంతో ఈ సమావేశం మొదలైంది. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్ష నటరాజన్, మంత్రులు హాజరయ్యారు.పునరుద్ధరించాలి.ఈ సందర్భంగా జీ రామ్ జీ చట్టంపై చర్చించారు. అలాగే టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం అజెండా రూపొందించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను నిరసిస్తూ తీర్మానం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని వెనక్కు తీసుకుని.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జనవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలను చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు.చట్టం గొప్పతనం వివరిస్తూ ప్రతి నియోజకవర్గానికి ఐదు వేల చొప్పున కరపత్రాలు పంపిణీ చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి కరపత్రం గ్రామాలు, వాడవాడకూ చేరాలని సూచించారు. విదేశాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఉపాధి హామీ పథకం గురించి ఆరా తీశారని పేర్కొన్నారు. ఈ పథకం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారని చెప్పుకొచ్చారు.జీ రామ్ జీ చట్టంతో పేదల హక్కు కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తూ డీసీసీలు గ్రామసభలు నిర్వహించి తీరాల్సిందేనని హుకుం జారీ చేశారు. జీ రామ్ జీ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల్లో బహిరంగ సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. డీసీసీ పదవి బాధ్యతగలదని.. అన్ని కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించాలని మహేశ్ కుమార్ గౌడ్ దిశానిర్దేశం చేశారు.

## శాస్త్ర విజ్ఞానం నాలుగు గోడల మధ్య ఆగిపోకూడదు

# ప్రజలకు చేరాలి



**హైదరాబాద్, జనవరి 8:**సమాజం కోసం ఆలోచించడం, పని చేయడం 'ఈనాడు' డీఎన్ఏలోనే ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనా యుడు పేర్కొన్నారు. శాస్త్రీయ అంశాలకు పత్రికలో ప్రముఖ స్థానం కల్పిస్తోందని ఆయన ప్రశంసించారు. తెలుగు పత్రికా రంగంలో విప్లవాన్ని సృష్టించిన రామోజీరావు ఒక ధ్రువతార అని వెంకయ్యనాయుడు కొనియాడారు. హైదరాబాద్ నగరంలోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లో 'ఈనాడు' గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ల్యాబ్ టూ సొసైటీ-రోల్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వీబీ-2047' కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంకితభావం, దూరదృష్టి రామోజీరావు సొంతం : క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి రామోజీరావు సొంతమని వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు పాఠకులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించాలని ఆయన ఎంతో తాపత్రయ పడ్డారని గుర్తుచేశారు. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించడం మరింత అవసరమన్న ఆయన, శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చేరవేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. దీనిపై అవగాహన పెంచే బాధ్యత శాస్త్రవేత్తలు, నిపుణులు తీసుకోవాల్సిన అవసరముందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. శాస్త్రవిజ్ఞానం నాలుగు గోడల మధ్యే ఆగిపోకూడదని, ప్రజలకు చేరాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సైన్స్‌పై ఉత్సుకతను మరింత పెంచాలని ఆయన కోరారు. క్లిష్టమైన సైన్స్ అంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా 'ఈనాడు'లో జ్ఞాననేత్రం శీర్షికన ప్రచురిస్తున్నార న్నారని తెలిపారు. సైన్స్‌పై ఎంత ఆదరణ పెంచగలిగితే ఆ రంగంలో దేశం అంత ముం దుంటుందన్నారు.శాస్త్ర విజ్ఞానంలో అగ్రస్థానంలో ఉండాలన్నదే లక్ష్యం : మన దేశంలో మేధస్సుకు కొదవ లేదని, రామానుజం, శకుంతలా దేవి, సీవీ రామన్ వంటి ప్రముఖులు దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేశారని వెంకయ్యనాయుడు తెలిపారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు స్వదేశీ పరిజ్ఞానంతో ఉపగ్రహాలు, క్షపణులను తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి మనం చేరుకోవడం సంతోషించదగ్గ విషయమన్న ఆయన, శాస్త్ర విజ్ఞానంలో అగ్రస్థానంలో భారత్ ఉండాలన్నదే మన లక్ష్యమన్నారు. మానవ జీవన నాణ్యత పెంచడంలో శాస్త్ర సాంకేతికత పాత్ర చాలా కీలకమైనదని వివరించారు. ఈ రంగంలో దూసుకెళ్లేందుకు ప్రైవేటు సంస్థలు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్.స్వామినాథన్ కృషి వల్లే ఆహార రంగంలో భారత్ స్వయంసమృద్ధిని సాధించిందన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్

# ఇక ఈజీ

**హైదరాబాద్ :**ఐఐటీలలో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విషయంలో విద్యా ర్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఐఐటీ కౌన్సిల్ కీలక సిఫారసులు చేసింది. అభ్యర్థుల సామ ర్థ్యం ఆధారంగా పరీక్షలో మార్పులు చేయా లని సూచించింది. దీని ప్రకారం. ప్రశ్నలను డైనమి క్‌గా రూపొందించడంతోపాటు నిర్ణీత సమయంలో జవాబు రాసేలా ప్రశ్న పత్రాల ను రూపొందిస్తారు. విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఈ ఏడాది నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు ముందు ప్రయోగాత్మక ఐచ్ఛిక పరీక్షను నిర్వహించాలని కౌన్సిల్‌లోని నిపుణుల బృందం సిఫారసు చేసింది. ఈ ఫలితాల ఆధారంగా భవిష్యత్తు పరీక్షలకు ఏ విధమైన రోడ్‌మ్యాపను రూపొందించ వచ్చునేది స్పష్టమవుతుందని పేర్కొంది. అదేవిధంగా ఐఐటీలలో మానసిక ఆరోగ్య నిపుణులను నియమించేందుకు మంజూరు చేసిన పోస్టులను భర్తీ చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ఐఐటీలలో అందిస్తున్న ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల పాఠ్యాంశాలను సమూలంగా మార్చాలని ఐఐటీ కౌన్సిల్ నిర్ణయించింది.

## రాయలసీమను రత్నాల సీమ

# చేస్తానని కేసీఆర్ అనలేదా



**కరీంనగర్, జనవరి8 :** కాంగ్రెస్ సర్కార్, బీఆర్ఎస్‌లపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నీటి పంపకాల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది రాజకీయ డ్రామానేనని ఆరోపించారు. నీళ్ల విషయంలో మొదట నుంచీ బీజేపీనే పోరాటం చేసిందని చెప్పుకొచ్చారు. తెలంగాణకు మాజీ సీఎం కేసీఆర్ అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ మెడలు వంచింది బీజేపీనేనని తెలిపారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఏనాడూ కొట్లాడలేదని అన్నారు. ఏపీ విభజన చట్టంలో ఆరు ప్రాజెక్టులకు ఎవరూ అభ్యంతరం తెలపొద్దని ఉందని ప్రస్తావించారు. ఆరు ప్రాజెక్టుల్లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టే లేదని స్పష్టం చేశారు. తెలంగాణకు మరణ శాసనం విభజన చట్టంలోని ఈ అంశమేనని అన్నారు. కేసీఆర్.. అసలు నువ్వు విభజన చట్టం చదివావా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యంపై పదేళ్లు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. బండి సంజయ్ గురువారం కరీంనగర్‌లో పర్యటి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.నన్ను కేసీఆర్ ఎగతాళి చేశారు.'గతంలో ప్రగతి భవన్‌కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పిలిచి.. కేసీఆర్ ఏదో చేశారని నేను అనుమానించాను. నన్ను కేసీఆర్ ఎగతాళి చేశారు. ఆనాడు బేసిన్‌లు లేవు.. భేషజాలు లేవని ఆయన చెప్పారు. కేసీఆర్, జగన్‌ది జలబంధం అని ఆనాడు వార్తలొచ్చాయి. సంగమేశ్వర ప్రాజెక్టును ఏపీ అక్రమంగా కడుతున్నా కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదు. కేసీఆర్ రీ డిజైన్ రివర్స్ అయ్యిందని పేపర్‌లలో వచ్చింది. చంద్రబాబు నీ ఆటలు సాగవు అంటూ కేసీఆర్ అప్పట్లో పెద్ద డైలాగులు కొట్టారు. కృష్ణానది మీ జాగీరా అని కేసీఆర్ బాంబులు పేల్చారు.. కానీ పిట్టల దొర మాటలేనని ప్రజలకు ఆలస్యంగా అర్థమయ్యాయి. 299 టీఎంసీలు చాలని కేసీఆర్ ఒప్పుకొన్నారు. ఆయన ఎవరిని అడిగి ఆనాడు ఒప్పుకొన్నారు. తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆరేనని కేంద్ర మంత్రులు చెప్పారు. 571 టీఎంసీలకు గానూ ఆయన 299 టీఎంసీలకే అంగీకరించారు. ఈ విషయంలో ఆయనకు డాక్యుమెంట్లు పంపించా' అని బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ

# సంచలన నిర్ణయం



**హైదరాబాద్, జనవరి 08:** రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఫిక్స్ చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

## ఏపీ కేబినెట్ భేటీ పలు కీలక అంశాలపై

# సీఎం చంద్రబాబు చర్చ



**అమరావతి, జనవరి8 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (గురువారం) ఏపీ సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చిస్తున్నారు. దాదాపు 38కు పైగా అజెండా అంశాలపై మంత్రివర్గ సమావేశంలో సీఎం మాట్లాడుతున్నారు. ఏపీ లాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు ఆమోదం తెలపనుంది. ఎంఎస్ఎంఈ పరిధిలో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. దాదాపు రూ.200కోట్లతో 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ కేంద్రాల ద్వారా వచ్చే ఐదేళ్లలో 500మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అమలు చేయనుంది. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది.మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రువరీలు ఏర్పాటుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. గ్రామీణ ప్రాంతాల్లో జల్‌జీవన్ ద్వారా నీటి సరఫరాకు రూ.5వేల కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి ఆమోదం తెలపనుంది మంత్రివర్గం. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆమోదించనుంది. ఒకటో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు పాఠశాల కిట్‌ల పంపిణీకి రూ. 944.53కోట్లను పరిపాలన అనుమతులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది.విద్యుత్ ప్రాజెక్టులపై.ఏపీలోని వివిధ ప్రాంతాల్లో సంప్రదాయేతర ఇంధన, విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ఆమోదం తెలపనుంది. సీఆర్డీయే అథరిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదించనుంది. వివిధ సంస్థల భూకేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఐపీబీ సిఫారసులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది. పయనీర్ క్లీన్ ఆంప్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 55.47 ఎకరాల భూమి కేటాయింపుపై ఓ నిర్ణయం తీసుకోనుంది. చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం మానేంద్రం గ్రామంలో ప్రాజెక్టుపై చర్చించనున్నారు. హంసాఉ3 ట్రైనర్ విమానాల తయారీ, ఎమ్మార్వో, ఫ్లైట్ ట్రైనింగ్ స్కూల్ ఏర్పాటుపై మాట్లాడనున్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు

# అవకాశవాది



**హైదరాబాద్ :** మంత్రి జూపల్లి కృష్ణారావు అవకాశవాది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణభవన్‌లో కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నాడు బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్‌పై జూపల్లి పొగడ్తల వర్షం కురిపించేవాడని, పాలమూరుకు దేవుడు కేసీఆర్ అని చెప్పేవాడని కేటీఆర్ గుర్తుచేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో మనం టికెట్ ఇవ్వకపోతే జూపల్లి పొయ్యి కాంగ్రెస్ పార్టీలో చేరిండని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు అక్కడ తన మంత్రి పదవిని కాపాడుకోవడం కోసం కేసీఆర్‌పై నోటికొచ్చిన విమర్శలు చేస్తున్నడని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఇంద్రుడు, చంద్రుడు అని పొగుడుతున్నడని చెప్పారు. రేవంత్‌రెడ్డి దేవుడు అంటున్నడని, ఆయన ఎవరికి దేవుడు..? అని ప్రశ్నించారు.మంత్రి జూపల్లి అవకాశవాదంతో తన స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలోకి పోయి, తనను నమ్ముకున్న ప్రజలను, రైతులను మోసం చేసిండని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయితుంటే రైతులకు ఒకే ఒక్కసారి రైతు భరోసా డబ్బులు వేసిండ్రని చెప్పారు. యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదని అన్నారు.

## మూడున్నర కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివాపేట పట్టణంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు తో మూడున్నర కోట్లతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమం లో టీజీ లెవెల్స్ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గారు పాల్గొన్నారు. ముందుగా రూ. 75 లక్షలతో సదాశివాపేట కొత్త మున్సిపల్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన అనంతరం రూ. 165 లక్షలతో ఎమ్మార్వో ఆఫీస్ నుంచి జాతీయ రహదారి వరకు సెంట్రల్ మీడియం లైట్స్ కు శంకుస్థాపన రూ. 50 లక్షలతో జాతీయ రహదారి నుంచి సిద్దాపూర్ కాలనీ వరకు సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు .అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. అవసరాలు గుర్తించి అభివృద్ధి చేయాలిప్రజలకు కావాల్సింది రాజకీయాలు కాదు, అభివృద్ధి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ప్రజల సమస్యలు, అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.పార్టీలకు అతీతంగా గత ప్రభుత్వం లో అభివృద్ధి, సంక్షమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. పెండ్డింగ్ బిల్లులు చెల్లించక పోవడంతోనే కాంట్రాక్టర్ లు పనులు చేయడానికి ముందుకు రావడం లేదు.ప్రజల అవసరాలు గుర్తించి గత ప్రభుత్వం లో 25 కోట్లు మంజూరు చేసి అందులో 13 కోట్ల తో పనులు పూర్తి కాగా మిగతా మంజూరు అయినా డబ్బులు ప్రభుత్వం మారడంతో క్యాన్సల్ చేయడం జరిగింది. క్యాన్సల్ అయినా నిధులు మంజూరు చేయించాలని మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని ఎమ్మెల్యే అన్నారు ఆరున్నారా కోట్లతో సిద్దాపూర్ రోడ్డు నిర్ణయం చేసినట్లు ఎమ్మెల్యేగుర్తు చేశారు. కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, చింత సాయినాథ్ చీల మల్లన్న, వీరేషం, ఆకుల శివ, కోడూరు అంజయ్య, సాతని శ్రీశైలం, మోబిన్ , ఖలీమ్ పాటిల్, నజీర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో మానసిక ఆరోగ్యముపై ఒక రోజు వర్క్ షాప్







**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్** సంగారెడ్డి జిల్లాతార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇటికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యముపై ఒక రోజు వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ మరియు యు. అండ్ మీ కౌన్సిలింగ్ సెంటర్ యొక్క సీఈవో డాక్టర్ సి.వీరేందర్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యము కంటే మానసిక ఆరోగ్యము వ్యక్తి యొక్క మూర్తిమత్వ నిర్మాణము లో ప్రధాన పాత్రను వహిస్తుందని తెలిపినారు. విద్యార్థులకు వ్యక్తి మానసిక సంఘర్షణకు గురైనప్పుడు కోపము, అసూయ, ద్వేషము, మానసిక సంఘర్షణ వంటి వాటికి గురైనప్పుడు వాటి నుండి ఏ విధంగా బయటపడాలో ప్రయోగపూర్వకంగా విద్యార్థులకు వివరించడము జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణములో మానసిక ఆరోగ్యము యొక్క పాత్రను వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇతర సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు సంఘర్షణకు లోను కాకూడదని, పరిస్థితులను అర్థం చేసుకొని ప్రశాంతంగా సమస్యను పరిష్కరించుకొనుటకు ప్రయత్నిస్తే ఎటువంటి ఇబ్బం ది ఉండదని, మనము మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సరి అయిన నిర్ణయాలను తీసుకుంటామని వివరించారు. మనసుకు సంబంధించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకి వివరంగా సమాధానాలు ఇవ్వడమే కాకుండా మానసిక సంఘర్షణ ఏ విధంగా జరుగుతుంది వాటి నుండి ఏ విధంగా బయటపడాలో ప్రయోగపూర్వకంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రమ్య, రమ, శ్రీలత వేద ఉమ రాధిక సుమైన్ ఖాన్ భవిత జమున కళాశాల వైస్ ప్రిన్సిపాల్సు నిర్మల డాక్టర్ జగదీశ్వర్ఈ కార్యక్రమము యొక్క కన్వీనర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని కళాశాల అధ్యాపక బృందము ఎన్సిసి క్యాటట్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ పోలీసులు సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై అవగాహన





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రజల ఇళ్లు ఖాళీ అవుతాయని గుర్తించిన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ అధికారులు దొంగతనాల నివారణకు చర్యలు చేపట్టారు. స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆటోలో మైక్ సెట్ అమర్చి ఇళ్ల భద్రతపై సలహాలు, సూచనలు ఇస్తూ తిప్పుతున్నారు.ముఖ్య సూచనలు:
1) ఇంటిని లాక్ చేసి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్ లేదా బీట్ అధికారికి సమాచారం ఇవ్వండి.
2) తలుపులు, కిటికీలు బాగా లాక్ చేయండి; విలువైన వస్తువులు సేఫ్‌లో ఉంచండి.
3) పక్కింటివారికి ఇంటి భద్రత అప్పగించండి.
4) సోషల్ మీడియాలో ఊరెళ్తున్న విషయం పోస్ట్ చేయవద్దు.
5) అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయండి.
ప్రజల సహకారంతో దొంగతనాలు నివారిస్తామని పోలీసులు తెలిపారు.

## ధనికులతో దోస్తీ పేదవాళ్లతో కుస్తీ

**కాప్ర సర్కిల్ అధికారుల తీరు..**
**పదుల సంఖ్యలో ఇండ్లను సీజ్ చేసినా అధికారులు..**
**కోట్ల రూపాయల అనుమతులు లేని వ్యాపార సముదాయలపై కన్నెత్తి చూడని కాప్ర సర్కిల్ అధికారులు.**










**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఏ ఎస్ రావు నాగర్ లోనీ మెయిన్ రోడ్డు లో సెల్లార్ బిల్డింగ్ నిర్మాణం,మరియు ఏ ఎస్ రావు నాగర్ వైన్స్ ప్రక్కన భారీ ఎత్తున సేడ్డు నిర్మాణం జరుగుతున్నా కాప్ర సర్కిల్ (మున్సిపల్) అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూన్నారు. వీటి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడానికి కారణం లంచమా?లేదా చుట్టమా? అని ప్రజలలో పెద్దా ఎత్తున విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు ను పట్టించుకోకపోవడం.ఈ లాంటి అక్రమ నిర్మాణాల పై పత్రికలలో కథనాలు వచ్చినా, ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. కానీ కొన్ని ఇంటి అక్రమ నిర్మాణాల పై పత్రిక లలో కథనాలు వచ్చినా ఫిర్యాదు చేసినా వెంటనే చర్యలు తీసుకొనేవారు. కానీ ఈ ఏ ఎస్ రావు నాగర్ మెయిన్ రోడ్డు లోనీ సెల్లార్ బిల్డింగ్,మరియు రేకుల షెడ్డు ల పై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.ప్రతి ఫిర్యాదులను పరిశీలించి సోకాజ్ నోటీస్ లు ఇచ్చి చట్టరీత్య చర్యలు తీసుకొంటారు కానీ వీటిపై ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ప్రభుత్వ అధికా రుల తీరు పై విశ్వాసం,ప్రదర్శకత కోల్పోయారు అని ప్రజలు భావిస్తున్నారు.సమానత్వం ఎక్కడా... ఇదివరకులో పదుల సంఖ్యలో పేద,మధ్య తరగతి నివాసాల పై కాప్ర సర్కిల్ మున్సిపల్ అధికారులు అధికార జులుం ఉపయోగించి ఇంటి నిర్మాణం ల పై అవకతవకలు ఉన్నట్లు విచారణ జరిపి వేణు వెంటనే ఆ ఇండ్ల నిర్మాణలను సీజ్, మరియు డిమాలిష్ కూడా చేశారు. కానీ లక్షల్లో ట్యాక్స్ లు ఎగ్గొట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినా ఈ అనిధికారిక నిర్మాణలను అధికారులు పట్టించు కోకపోవడం ప్రజల్లో ప్రభుత్వ, పాలనా అధికారాల పారదర్శకత ను కోల్పోయారు. ఇక నైనా ఇలాంటి నిర్మాణాలపై తగు విచారణ జరపాలని చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కుషాయిగూడ పోలీసు సహకారం తో రోడ్ సురక్ష అభియాన్ ర్యాలీ.




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మెడ్చల్-మల్కాజ్‌గిరి సివిల్ జడ్జి జూనియర్ సివిల్ జడ్జి రవీందర్ , కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సహకారంతో ఆద్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులతో కలిసి రోడ్ సురక్ష అభియాన్ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీ కుషాయిగూడ ఆద్య జూనియర్ కాలేజ్ నుండి ప్రారంభమై ఈ సి ఐ ఎల్ ఎక్స్ రోడ్స్ వరకు కొనసాగింది. ఈ సందర్భం గా శ్రీ రవీందర్ పాల్గొన్నవారికి రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించి, రహదారులపై నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ భాస్కర్ రెడ్డి , సబ్ ఇన్‌స్పెక్టర్ (గాx) సుధాకర్ రెడ్డి , కోర్టు సిబ్బంది, మరియు ఇతరులు పాల్గొన్నారు. రహదారి జరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం, ముఖ్యంగా యువత నిబంధనలను కచ్చితంగా పాటించేలా ప్రోత్సహించడం ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు బి బి ఏ విద్యార్థులు మృతి

**రంగారెడ్డి జిల్లా, మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం.**
**బర్త్డే పార్టీకి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**
రంగారెడ్డి జిల్లా, మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృతి చెందారు. మోకిల పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శంకర్ పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి ఐ సి ఎఫ్ ఏఐ యూనివర్సిటీలో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు, ఎం జి ఐ టి కళాశాలకు చెందిన ఒకరు స్పోర్ట్స్ కారులో కోకాపేట్ లో బర్త్డే వేడుకలకు వచ్చారు. పార్టీ అనంతరం వారిని ఎంజీఐ విద్యార్థి రోహిత్ డ్రాప్ చేయడానికి వచ్చాడు. కారు అదుపుతప్పి మిర్జాగూడ గేటు వద్ద అర్ధరాత్రి చెట్టును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొక విద్యార్థిని గాయపడగా ఆమెను చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు. మృతులు సూర్య తేజ(20), సుమిత్(20), నిఖిల్(18), రోహిత్(20) గా గుర్తించారు, నక్షత్ర(20) తీవ్రంగా గాయపడడంతో ఆమెను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రోహిత్ వారిని డ్రాప్ చేయడానికి వచ్చి ఉండొచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎస్సై



**వరంగల్ :** రాష్ట్రంలో ప్రతి రోజూ ఏదో ఒక చోట ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ( పట్టుబడుతున్నారు. గురువారం వరంగల్ కేయూసీ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీకాంత్ ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఇటీవల ఒక కేసులో పట్టుబడ్డ వ్యక్తి తనపై వెంటనే చార్జ్‌షీట్ నమోదు చేసి పట్టుకున్న వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను తనకు అప్పగించాలని ప్రైవేట్ డ్రైవర్ ద్వారా ఎస్సైను సంప్రదించాడు. దీంతో లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.గురువారం కేయూ జంక్షన్ వద్ద రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి ప్రైవేట్ డ్రైవర్‌ను, ఎస్సైను పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి వరంగల్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచారు.

# శంకర్పల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**
ప్రణాళిక బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం శంకర్ పల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. లక్ష్మరెడ్డి గూడ గ్రామంలో 25 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గాజుల గూడా గ్రామంలో 25 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అంతప్ప గూడ గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు, గ్రామంలో ఏర్పాటు చేసిన వీధిదీపాలను ప్రారంభించారు. కొత్తపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కలిసి మెలిసి ఉంటూ గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి. గాజుల గూడా సర్పంచ్ అనూష ప్రశాంత్ రెడ్డి, లక్ష్మరెడ్డి గూడ సర్పంచ్ దివ్య గోవర్ధన్, అంతప్ప గూడ సర్పంచ్ బీరయ్య, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బలవంత రెడ్డి, పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి బొల్లారం వెంకటరెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివా స్, మాజీ ఎంపీటీసీ దశరథ్, నాయకులు చేకూర్త గోపాల్ రెడ్డి, కె. గోపాల్, గ్రామస్తులు, పార్టీ అభిమానులు, పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతన్నా ను గోస పెట్టడం ప్రభుత్వానికి సరి కాదు

**బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్..**
**ు రైతుల కోసం ఎంత దూరమైన వెళతాం.. చంద్ర రెడ్డి మాజీ చైర్మన్..**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ పరిధిలో రాంపల్లి లోని సర్వే నంబర్ 388 లో 24 ఎకరాలలో దాదాపుగా 300మంది వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉన్నాయి. 24 ఎకరాలలో 4ఎకరాలను వాటర్ డిపార్ట్మెంట్ సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కోసం ప్రభుత్వం కేటాయిస్తూ భూ సేకరణ ప్రయత్నాన్ని నాగారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు నాగరాజు యాదవ్, మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మరియు నాయకులు రైతులకు మద్దతు తెలుపుతూ పోరాడటానికి ఎంతవరకైనా సిద్ధమని బీజేపీ నాయకులు తెలిపారు. ఎంతోమంది ప్రజలకు అన్నం పెట్టే రైతన్నాలను గోస పెట్టడం ఈ ప్రభుత్వానికి సరి కాదని అధ్యక్షులు నాగరాజు యాదవ్ నిరసన కార్యక్రమం లో తెలిపారు. రైతన్నలకు అండగా ఈ బీజేపీ నాయాకత్వం అండగా ఉంటూ భూ సేకరణ ను అడ్డుకొని రైతన్నలకు మద్దతు తో పోరాటనికి ఎంతవరకు అయినా సిద్ధంగా ఉన్నామని నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి రాంపల్లి రైతులకు భరోసా ఇచ్చారు.

# మల్లాపూర్ డివిజన్ లోని విద్యుత్ సమస్యలు పరిష్కరించండి : నెమలి అనిల్ కుమార్

**- "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ విద్యుత్ శాఖ ఏ ఈ విజయ తో పర్యటన**

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ డివిజన్ లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు,విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడ్తున్న పలు బస్తీలు,కాలనీలలో పర్యటించి అధికారులకు సమస్యలను వివరించారు,సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో పనులను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖా అధికారులు,కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.





# జవహర్ నవోదయ విద్యాలయాలే పేద విద్యార్థుల ఆశా దీపాలు : ఏనుగు సుదర్శన్ రెడ్డి"

**- "మోడీ నవోదయ అనువాదంతో గ్రామీణ విద్యార్థులకు స్వర్ణ భవిష్యత్తు"**
**- "పేద ప్రతిభకు రెక్కలు నవోదయ విద్యాలయాల్లోనే రేపటి చరిత్ర నిర్మాతలు"**






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కీసర డివిజన్లో ఏర్పాటు చేసిన జవహర్ నవోదయ విద్యాలయాన్ని మాజీ ఎంపీపీ,మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయాన్ని స్థానికంగా ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జవహర్ నవోదయ విద్యాలయాలు పేద, గ్రామీణ ప్రతిభకు వరంగా మారాయని అన్నారు. ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఆధునిక విద్యను అందించడమే నవోదయ విద్యాలయాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. నవోదయ అనువాదం అనేది గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న మేధస్సును వెలికి తీసి, వారిని జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి తీసుకువెళ్లడమేనని వివరించారు. ఉచిత వసతి, భోజనం, నాణ్యమైన బోధన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విలువల ఆధారిత విద్యను అందించడం ద్వారా విద్యార్థుల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన,"నవోదయ విద్యాలయాల్లో చదువుతున్న మీరు రేపటి శాస్త్రవేత్తలు, అధికారులు, నాయకులుగా ఎదిగి దేశ చరిత్రను మార్చగలరు. మీకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలి" అని ప్రోత్సహించారు. కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నవోదయ విద్యాలయాల ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందుతోందని, ఇలాంటి విద్యా సంస్థలు మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని ఏనుగు సుదర్శన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం కీసర మండల అధ్యక్షులు బాలరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు అశోక్, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ యాదవ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

# త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ఎన్నికల సంఘం నియమాలను పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
గురువారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డిఓ రమాదే వితో కలిసి పరిశీలించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబం ధించి అన్ని ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను సమ గ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచనున్న బ్యాలెట్ పేపర్ల యొక్క భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, మూడు అంచెల భద్రత, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ సరఫరా తదితర అంశా లను క్షణ్ణంగా తనిఖీ చేశారు. కౌంటింగ్ హాల్‌లో టేబుళ్ల ఏర్పా టు, సిబ్బంది కూర్చునే విధానం, ప్రవేశఉనిష్క్రమణ మార్గాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఓట్ల లెక్కింపు పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముప్పిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్డు నుంచి కొత్తూరు గ్రామం వరకు 60 పీట్ల రోడ్డు కొరకు వినతి

**- టీజీఐఐసి జోనల్ మేనేజర్ ని కలిసిన సర్పంచ్ రాము యాదవ్.**





**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, జిల్లాలో రెండో పారిశ్రామిక ప్రాంతమని చెప్పుకోబడుతున్న పరిశ్రమలకు వెళ్లాలంటే రోడ్డు కుంతల మయంగా మారిందని గ్రామ సర్పంచ్ రాము యాదవ్, ఉప సర్పంచ్ మాధవి వెంకటేష్ యాదవ్, గురువారం టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ అనురాధ కు వినతి పత్రం ఇచ్చారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రజలకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వినతి పత్రం ఇవ్వడంతో జోనల్ మేనేజర్ అనురాధ సానుకూలంగా స్పందించి వెంటనే రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రాము యాదవ్ తెలిపారు. ముప్పిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్డు నుంచి కొత్తూరు గ్రామం వరకు 60 పీట్ల రోడ్డు వేయాలని కోరారు టి జి ఐ ఐ సి ఎండికి ప్రతిపాదనలు పంపి త్వర లో వేసే విధంగా చూస్తామని జోనల్ మేనేజర్ అనురాధ తెలిపినట్లు రాము యాదవ్ అన్నారు.

# శ్రీ ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముగ్గు పెట్టు ఉ పట్టు చీర పట్టు
- మగువల ముచ్చటైన ముగ్గులకు వేదికగా నిలువనున్న శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ మైదానం
-సాంస్కృతిక వేడుకలో పాల్గొనాలని పిలుపునిచ్చిన ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

డిసెంబర్ 08, కుత్బుల్లాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:



సంక్రాతి అంటేనే సంతోషం... సంక్రాతి సందర్భంగా ముగ్గులు వెయ్యడం మగువలకు ఆనందం. అలాంటిటిది ముగ్గుల పోటీలో పాల్గొని బహుమతి అందుకోవడం అంటే... ప్రతీ మహిళకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలుస్తుందని శ్రీ ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు.ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు. జనవరి 10 న ఉదయం గాజులరామారం చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో పోటీ జరుగుతుంది.ముగ్గుల పోటీలో ఉత్తమమైన ముగ్గులకు మెదటి, రెండు, మూడవ బహుమతులు ఉన్నాయని... పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడును అని సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొనేవారు తప్పనిసరిగా సంప్రదాయ వస్త్రాలంకరణలో రావాలని, ముగ్గులు వేసేందుకు అవసరమైన సామాగ్రిని ఎవరికి వారే వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

# రైతన్నలు 'ఫార్మర్ రిజిస్ట్రీ' చేసుకోండి - ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు




ఎనిమిది నెలల కిందట ఫార్మర్ రిజిస్ట్రీ ప్రారంభమైంది. ఇది వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో కేంద్రం ప్రభుత్వం ఈ ప్రాజెక్టు చేపట్టింది. అయితే దీన్ని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ తెలిపింది. రైతుల డిజిటల్ డేటా బేస్, ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుల ఆధార్? నంబరు, భూమి, ఇతర వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి. దీనిలో రిజిస్ట్రీ అయిన రైతులకు మాత్రమే కేంద్రం నుంచి వచ్చే పథకాలైన, పీఎం కిసాన్, పంటల బీమా తదితర పథకాలు వర్తించే అవకాశం ఉంటుంది. ఇందులో నమోదు కాని వారికి ఇవి వర్తించవు.ఫార్మర్ ఐడీ కేటాయింపు : ప్రస్తుతం భూ యజమానులకు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతోంది. రైతు తనకున్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఫార్మర్? రిజిస్ట్రీ చేపడుతున్నారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు ఆధార్? సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మసీ ఐటీని కేటాయిస్తున్నారు. ముందుగా పీఎం కిసాన్? లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ల జారీ చేయడం జరుగుతుంది. ఆ తర్వాత మిగిలిన వారికి జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.లబ్ధి పొందాలంటే రిజిస్ట్రీ ఐడీ తప్పనిసరి : రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు నేరుగా అన్నదాతలకు చేరాలనే ఆలోచనతో ప్రత్యేకంగా వారి కార్డులను అందిస్తున్నారు. ప్రస్తుతం ప్రధాన మంత్రి కిసాన్ యోజన కింద లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ తప్పనిసరి అని అధికారులు తెలుపుతున్నారు. ఇంతే కాకుండా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే పలు పథకాలకు ఈ కార్డును ప్రామాణికంగా తీసుకునేందుకు వీలుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు దీనికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడీ) పొందేందుకు రైతు ఆధార్‌తో పాటు భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్‌కు లింకు చేసిన మొబైల్ నెంబరు అవసరముంటుంది.ప్రయోజనాలు ఇవీ :కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాలను సులభంగా పొందవచ్చుఅన్నదాత వివరాలు కచ్చితంగా నమోదైతే పారదర్శకత పెరుగుతుందిపీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరిరైతు బీమా రాయితీలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయిఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుందిస్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయిఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకున్నప్పుడు రైతుకు ఫార్మర్ ఐడీ ఇస్తారుభవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభంగా ఉంటాయిఅవసరమైన పత్రాలు :ఆధార్‌కార్డు నంబరుభూమి పాస్ పుస్తకంఆధార్‌కి లింకు ఉన్న మొబైల్ నెంబర్రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రదేశాలు :రైతు వేదికల్లోని వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఉచితంగా నమోదు చేసుకోవచ్చుసమీపంలో మీ సేవా కేంద్రాల్లో రూ. 15 చెల్లించి ఫార్మర్? రిజిస్ట్రీ నమోదు చేసుకోవచ్చు"రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలి. సకాలంలో చేసుకోవటం ద్వారా పీఎం కిసాన్? నిధులు సైతం రైతుల అకౌంట్లో జమవజారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.లబ్ధి పొందాలంటే రిజిస్ట్రీ ఐడీ తప్పనిసరి : రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు నేరుగా అన్నదాతలకు చేరాలనే ఆలోచనతో ప్రత్యేకంగా వారి కార్డులను అందిస్తున్నారు. ప్రస్తుతం ప్రధాన మంత్రి కిసాన్ యోజన కింద లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ తప్పనిసరి అని అధికారులు తెలుపుతున్నారు. ఇంతే కాకుండా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే పలు పథకాలకు ఈ కార్డును ప్రామాణికంగా తీసుకునేందుకు వీలుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు దీనికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడీ) పొందేందుకు రైతు ఆధార్‌తో పాటు భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్‌కు లింకు చేసిన మొబైల్ నెంబరు అవసరముంటుంది.ప్రయోజనాలు ఇవీ :కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాలను సులభంగా పొందవచ్చుఅన్నదాత వివరాలు కచ్చితంగా నమోదైతే పారదర్శకత పెరుగుతుందిపీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరిరైతు బీమా రాయితీలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయిఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ుతాయి." – ధనసరి పుల్లయ్య, డీఏఓ, ఖమ్మరైతు విశిష్ట గుర్తింపు నెంబర్? : ఆధార్?, ఆన్?లైన్? అడంగల్?లో పేరు సరిగ్గా ఉంటే వెంటనే 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఆన్?లైన్?లో పట్టదారు పేరు, ఆధార్?లో రైతు పేరు 80 శాతం సరిగా ఉంటే రిజిస్ట్రేషన్? ప్రక్రియ పూర్తై విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. 60–80 శాతం వరకు వివరాలు సరిగా ఉంటే దీనిని పరిశీలించేందుకు లాగిన్?కు వెళ్తుంది. వారు సరిగా ఉందని భావిస్తేనే రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

# రోడ్డు భద్రత నియమాలు ప్రజల రక్షణ కోసమే : తూప్రాన్ రంగా కృష్ణ

ట్రాఫిక్ నిబంధనలు ప్రతి పౌరుడు విధిగా పాటించాలి






**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
రోడ్డు భద్రత నియమాలు ప్రజల భద్రత కోసమేనని పాటిస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ అన్నారు. రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ రోడ్డులో ప్రత్యేక వాహన తనిఖీలు నర్సాపూర్ రోడ్డులో నిర్వహించమని తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ మాట్లాడుతూ వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు, ప్రజలకు వాహనాలు నడిపే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు వాహన చట్టంపై అవగాహన కల్పించామని తెలిపారు. కొద్దిపాటి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడిపోతాయన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. హెల్మెట్ లేకుండా,సిట్ బెల్ట్ పెట్టుకోకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాన్ని నడిపితే కలిగే నష్టాల గురించి వివరించారు, వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ, ఫోర్ విల్లర్ నడిపే వ్యక్తులు విధిగా సీటు బిల్టు పెట్టుకోవాలని. అన్ని వాహన చోదకులు వేగ పరిమితులను అనుసరించాలని, రహదారి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణీత వేగంతో వెళ్లాలని అన్నారు. వాహనం కండిషన్ ను తప్పకుండ తనిఖీ చేసుకోవాలని సూచించారు రోడ్డుపై ఇతర వాహన డ్రైవర్ల చర్యలను అంచనా వేసి చురుకుగా ప్రతిస్పందించడానికి ఏకాగ్రతతో ఉండాలని అన్నారు. గురువారం రోజున రోడ్డు భద్రత నిబంధనలు పాటించిన వారికి పండ్లను అందజేసి అభినందించిన సీఐ రంగాకృష్ణ. ఈ వాహన తనిఖీలలో ఎస్ఐ జ్యోతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నాణ్యమైన ఎరువులు,విత్తనాలు విక్రయించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
గురువారం రామయంపేటలోని గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ .ఈ సందర్భంగా దుకాణంలో నిల్వ ఉన్న ఎరువుల నాణ్యత, బరువు, ధరల పట్టిక, బిల్లుల జారీ విధానం, స్టాక్ రిజిస్టర్ తదితర అంశాలను సవివరంగా తనిఖీ చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ ఎరువులు విక్రయించినా, అధిక ధరలు వసూలు చేసినా చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ వెంట మెదక్ ఆర్డిఓ రమాదేవి, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు తీర్మానం

- గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్





**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతన పాలకవర్గం మొదటి సారి గ్రామసభ నిర్వహించారు. గురువారం జరిగిన గ్రామసభ గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని గ్రామంలో వార్డుల వారీగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పనులు,నూతనంగా మహిళ భవన్, గ్రామపంచాయతీ భవనలను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానాలు చేశామని సర్పంచ్ రాము యాదవ్ తెలిపారు. ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు మహిళా సంఘం భవన్ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామసభలో గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా అందుబాటులో ఉండి సమస్యలు తీరుస్తానని గ్రామసభలో ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు రాధిక మధు యాదవ్, సత్యనారాయణ, ఎల్మ భాస్కర్, చింతల బాబు, మన్నె శ్రీకాంత్, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్, కాల్ మీ బాలమణి ఆంజనేయులు యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉప సర్పంచుల ఫోరం సభ్యులను సత్కరించిన: వంటేరు ప్రతాప్ రెడ్డి

**తూప్రాన్ ఉపాధ్యక్షుల ఫోరం ఉపాధ్యక్షురాలు సయ్యద్ నాజీమా బేగం.**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
గురువారం రోజున అతిథి గెస్ట్ హౌస్ లో తూప్రాన్ రూరల్ మండల ఉపసర్పంచుల ఫోరశీ సభ్యులను గజ్వేల్ నియోజకవర్గశీ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు,ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షునిగా చాకలి హనుమంత్ యావపూర్,ఉపాధ్యక్షులు గా ఘణపూర్ సయ్యద్ నజీమా బేగం,ను ఎన్నుకున్నారు విరితో పాటు గండి నగేష్ ఇమాంపురం,స్వామి మల్కాపూర్ లు,ప్రధాన కార్యదర్శిగా సీతా మహేష్ వెంకట రత్నాపూర్,ప్రచార కార్యదర్శిగా ప్రవీణ్ గుండ్రెడ్డిపల్లి,కార్యదర్శులు రామకృష్ణ, వట్టూరు సురేష్ కొనాయిపల్లి పిబిలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఉప సర్పంచుల అధ్యక్ష ,కార్యవర్గన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేసిన వంటేరు ప్రతాప్ రెడ్డి, కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌ను కలవనున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 8:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను (గురువారం) మంత్రి సీతక్క కలవనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేతఅబశ్రీశ్రీను మంత్రి సీతక్క కలిసి.. మేడారం మహా జాతరకు ఆహ్వానించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు మరో మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొననున్నారు. మేడారం మహా జాతరకు సంబంధించి అధికారిక ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేయనున్నట్లు సమాచారం.మేడారం మహాజాతర నేపథ్యంలో విపక్ష నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులను మంత్రి సీతక్క స్వయంగా కలిసి ఆహ్వానాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే నేడు కేసీఆర్‌ను కలిసి ఆహ్వానించనున్నారు. మేడారం మహాజాతరను ప్రజలందరి పండుగగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ మహా



జాతరకు రాజకీయాలకు అతీతంగా అందరికీ సర్కార్ ఆహ్వానాలు పలుకుతోంది.జనవరి 28 నుంచి మహాజాతర. కాగా.. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతర జనవరి 28 నుంచి ప్రారంభంకానుంది. జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జాతర జరుగనుంది. జనవరి 28న సారలమ్మ గద్దెకు ఆగమనం, 29న సమక్క గద్దెకు ఆగమన కార్యక్రమాలు జరుగనున్నాయి. 30న భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు. 31న తిరిగి అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగియనుంది. మహా జాతరకు పెద్దఎ త్తున భక్తులు తరలిరానున్నారు. మేడారం మహా జాతర నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.పునరుద్ధరణ పనుల ప్రారంభోత్స వం.మహా జాతరకు ముందు జనవరి 19న అమ్మవారి గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలువురు మంత్రులు హాజరుకానున్నారు.

# ప్రపంచాన్ని బెదిరించే స్థాయికి ట్రంప్ రామకృష్ణ ఫైర్

**ఖమ్మం జిల్లా, జనవరి8 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై (సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పిచ్చోడి చేతిలో రాయిలాగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక దేశ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేసే నీచ స్థితికి ట్రంప్ దిగజారారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రపంచాన్ని బెదిరించాలనే దుస్సాహసానికి ట్రంప్ పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. ఇంత జరుగుతున్నా.. ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను సంతృప్తిపరచాల్సిన బాధ్యత మోదీపై ఉందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అన్నారని ప్రస్తావించారు. ఒకప్పుడు ప్రపంచ దేశాలకు నాయకత్వం ఇచ్చిన ఇండియా.. ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితికి ఎందుకు దిగజారిందని నిలదీశారు. మోదీ పాలనలో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి విలువ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. (గురువారం) ఖమ్మం జిల్లాలో రామకృష్ణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు వెళ్లారు. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడారు రామకృష్ణ.ఖమ్మం నగరంలో ఈ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులంతా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. 18వ తేదీన నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా



సంఘీభావంగా ఈ ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. సీపీఐ ఆవిర్భావం నుంచి పోరాటాల పంథ కొనసాగించిందని తెలిపారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది జైలుకు వెళ్లారని అన్నారు. దేశం కోసం సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందని ప్రస్తావించారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాటాల గడ్డ ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఖమ్మంలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఉంటుందని తెలిపారు. 20వ తేదీ వామపక్ష పార్టీల జాతీయ నాయకులు ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేశామని అన్నారు. 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే ఈ సెమినార్‌కు ఎనలేని ప్రాధాన్యత ఉందని వివరించారు. ఈ సెమినార్‌లో వామపక్ష పార్టీలు పాల్గొంటాయని వెల్లడించారు. వామపక్ష పార్టీలు దేశంలో ఇతర పార్టీలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు రామకృష్ణ.పోలవరం ముంపు ప్రాంతాల మండలాల్లో ఈరోజు(గురువారం) సమావేశం ఉందని రామకృష్ణ తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి 2027 మార్చి నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అందిస్తామని అంటున్నారని అన్నారు. పోలవరం పూర్తిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పోలవరం ఏర్పాటుకు త్యాగాలు చేసిన భూ నిర్వాసితుల పరిస్థితి గురించి మాట్లాడటం లేదని అన్నారు. ఆగస్టు నెల వస్తే ఆ మండలాల్లోనే గ్రామాలు మునిగిపోతున్నాయని చెప్పుకొచ్చారు. 135 అడుగుల వరకు మాత్రమే సాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతోందని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ముంపు బాధితులను గాలికి వదిలేశారని ఆరోపించారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందని అన్నారు. మావోయిస్టుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఆపరేషన్ కగార్‌ను సీపీఐ పార్టీ ఖండిస్తోందని తెలిపారు. తక్షణమే నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరారు. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ కూడా బూటకమేనని, పట్టుకొచ్చి కాల్చి చంపారని ఆరోపణలు చేశారు. ప్రశ్నించే వాళ్లని అర్బన్ నక్సల్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని రామకృష్ణ విమర్శించారు.

# నా రాజ్యం ఉన్నది నా ఇష్టం ఉన్నట్టు చేసుకుంటా అంటే కుదరదు

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్‌కు ఓ చరిత్ర ఉంది. సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బ తీసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ విషయమై తలసాని మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన లీ ప్యాలెస్‌లో అన్ని వర్గాలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీరోడ్ లోని గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు వెల్లడించారు.సికింద్రాబాద్ అంటే లష్కర్ బోనాలు, రాష్ట్రపతి విడిది, డిఫెన్స్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆర్ట్స్ కాలేజీ, మహబూబ్ కాలేజ్. చరిత్ర ఉన్నప్పటి నుంచి జంట నగరాలు.. అంటే ట్యాంక్ బండ్ అటువైపు హైదరాబాద్– ఇటువైపు సికింద్రాబాద్. కొత్తగా ఏర్పడిన మల్కాజిగిరి గ్రామం, సైబరాబాద్ గ్రామం, శంషాబాద్ గ్రామం.. అవి గ్రామాలు



కాలక్రమేణా విస్తరించబడ్డాయి. కానీ చరిత్ర ఉన్నట్వంటి సికింద్రాబాద్ పేరు మార్చి మూడు కార్పోరేషన్లుగా.. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి చేయడమంటే సికింద్రాబాద్ చరిత్ర మార్చేసే ప్రయత్నం. ఆ రోజుల్లో డిఫెన్స్ ఇక్కడికొచ్చినప్పుడు వాళ్ల ఒప్పందం ప్రకారం 1809లో సికింద్రాబాద్ ఏర్పడింది.ఎప్పుడు చూసినా నార్త్ జోన్ ఏరియా సికింద్రాబాద్ ప్రాంతమంతా ప్రశాంతమైన వాతావరణం కనిపిస్తుంది. అన్ని మతాలు కలిసి సమానంగా చూడబడే సికింద్రాబాద్ ప్రాంతాన్ని రాచరిక పాలన కొనసాగిస్తా.. ఏదో నా రాజ్యం ఉన్నది నా ఇష్టం ఉన్నట్టు చేసుకుంటా అనుకోవడం సాగవని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అనే విషయాన్ని మరిచి రాచరిక పాలన సాగిస్తామంటే ఊరుకునేది లేదని తలసాని హెచ్చరించారు. గ్రామం నుండి క్రమక్రమంగా విస్తరించిన ప్రాంతం మల్కాజిగిరి.సికింద్రాబాద్‌కు ఎంతో గణ చరిత్ర ఉంది. డివిజన్ల విభజన కూడా అంతా గందరగోళంగా చేశారు. ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా కార్యాలయాలలో కూర్చొని మ్యాప్‌ల ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేశారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన పోరాటం కాదు. ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు విచారణకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ (గురువారం) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.తాజాగా మరోసారి నోటీసు అందడంతో జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల



సమయంలో ఈ కేసులో నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు. జైపాల్ యాదవ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు సమాచారం.అలాగే ఈ కేసులో మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనూ సిట్ విచారించనుంది. ఇటీవల సిట్ జారీ చేసిన నోటీసుల్లో భాగంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కూడా విచారణకు హాజరు కానున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు దర్యాప్తులో తేలడంతో ఆయనను సాక్షిగా పిలిచినట్లు తెలుస్తోంది.

# నిధులు మళ్లించిన కేఆర్ఎంబీ చోద్యం చూస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్, జనవరి 08:** నదీ జలాల వినియోగంలో లెక్కలు తేల్చే టెలిమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ.4.18 కోట్ల నిధులను కేఆర్ఎంబీ దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేస్తూ.. కృష్ణా జలాలను ఏపీ అక్రమ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.జూన్, 2016లో జరిగిన కేఆర్ఎంబీ సమావేశ నిర్ణయం ప్రకారం తొలి దశలో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయగా.. రెండో దశలో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని.. అవి ఇప్పటివరకూ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఖ=వీదీ నిర్ణయం ధిక్కరిస్తూ



టెలిమెట్రీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు?.. ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రిల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప కేంద్రానికి సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు.పోలవరం– నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లుగానే, టెలిమెట్రీల ఏర్పాటు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వ్యాఖ్యానించారు. రూ.4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# ప్రపంచానికి గుండాల వ్యవహరిస్తున్న అమెరికా

**అచ్చంపేట రూరల్ :** అమెరికా () రాజ్యం ప్రపంచానికి గుండాలా వ్యవహరిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. వెనిజులా దేశంలో నిల్వ ఉన్న ఆయిల్, చమురులపై కన్నేసిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా దేశ అధ్యక్షున్ని అరెస్టు చేసి బంధించడాన్ని వివిధ దేశాలు ఖండిస్తు న్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ నోరు మెదపడం లేదని ఆరోపించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీపీఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో




పాల్గొని మాట్లాడారు. వెనిజులా అధ్యక్షున్ని అరెస్టు చేసి బంధించడం సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పేదలు, కూలీలు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యల పైన చర్చ జరగలేదని, ఎమ్మెల్యేలు ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకున్నారని ఆరోపించారు. వ్యవసాయ రైతులకు రూ.12 వేలు, మహిళలకు రూ. 2,500, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ , కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యల పైన ఉద్యమాలు, పోరాటాలు చేయాలని జిల్లా కమిటీలకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, దేశ్యా నాయక్, శంకర్ నాయక్, మల్లేష్, సైదులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# బంకర్ బెడ్స్ కుంభకోణంపై ధర్నా బీఆర్ఎస్వీ నేతల అరెస్ట్

**హైదరాబాద్ :** బంకర్ బెడ్స్ కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం విద్యార్థులు ధర్నా నిర్వహించారు. పాఠశాలల్లో బంకర్ బెడ్స్ కోసం జారీచేసిన టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్వీ ఆరోపిస్తోంది. సూత్రధారులపై విచారణకు డిమాండ్ చేస్తూ హైదరాబాద్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేసింది.బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు



శ్రీనివాస్, ఇతర బీఆర్ఎస్వీ నాయకుల ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఈ ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. గెల్లు శ్రీనివాస్‌ను, ఇతర నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రూ.100 కోట్ల కుంభకోణం జరిగిన తీరును వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సర్వశిక్ష అభియాన్ పథకంలో భాగంగా కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు బంకర్ బెడ్స్ కొనుగోలు కోరు విద్యాశాఖ టెండర్ జారీచేసిందని చెప్పారు. కేసీఆర్ హయాంలో మీవీజు లకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 100 కిలోల బరువుండే బెడ్స్‌కు ఒక్కోదానికి 12 వేల లెక్కన టెండర్లు పిలిచారని తెలిపారు.ఇప్పుడు 75 కిలోల బరువుంటే బెడ్స్‌కు ఒక్కోదానికి రూ.33,446 చొప్పున టెండర్‌లు పిలిచారని ఆరోపించారు. మొత్తం 45 వేలకు పైగా బెడ్స్ అవసరం ఉన్నాయని, అంటే కొత్త టెండర్లతో దాదాపు రూ.100 కోట్లకుపైన ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని అన్నారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్త టెండర్లు రద్దు చేసి స్థానిక మీవీజులకు ఉపాధి కల్పించే విధంగా నాణ్యత కలిగిన బంకర్ బెడ్స్ పాఠశాలలకు అందేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని గెల్లు చెప్పారు.

# మిర్యాలగూడ ప్రణయ్ హత్య కేసులో కీలక పరిణామం

**మిర్యాలగూడ :** ప్రణయ్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రవణ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రణయ్ పరువు హత్య కేసులో గతంలో అమృత బాబాయ్ శ్రవణ్ కుమార్‌కు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. శ్రవణ్ జీవిత ఖైదును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పిటిషన్ విచారణ ముగిసేవరకు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరాడు.



తెలంగాణ హైకోర్టు శ్రవణ్ వయసు, జైలు జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని బెయిలు మంజూరు చేసింది.దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసు..2018లో జరిగిన ప్రణయ్ హత్య కేసు దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన వ్యాపారవేత్త మారుతీరావు కూతురు అమృత వేరే సామాజిక వర్గానికి చెందిన ప్రణయ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ పెళ్లి నచ్చని మారుతీరావు.. సుపారీ గ్యాంగ్ సాయంతో ప్రణయ్‌ని దారుణంగా హత్య చేయించాడు.బీహార్‌కు చెందిన సుభాష్ శర్మ అనే వ్యక్తి ప్రణయ్‌ని చంపేశాడు. ఈ కేసులో సుభాష్, మారుతీ రావు, శ్రవణ్ కుమార్‌లు అరెస్ట్ అయ్యారు. మారుతీ రావు, సుభాష్ శర్మలు బెయిల్ మీద విడుదల అయ్యారు. బెయిల్‌పై బయటకు వచ్చిన మారుతీ రావు చింతల్‌బస్తీలోని ఆర్య వైశ్య సత్రంలో ఆత్మహత్య చేసుకున్నాడు.

# పాన్ మసాలా కాదు డ్రగ్స్

**హైదరాబాద్ :** నెల రోజుల నిఘాతో భారీగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న పెడ్లర్‌ను బుధవారం ఈగల్ ఫోర్స్, పోలీసులు పట్టుకున్నారు. రూ.లక్షల విలువైన మాదకద్రవ్యాలు సీజ్ చేశారు. పాన్‌మసాలా మాటున వాటిని విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ప్రధాన డీలర్స్ పరారీలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రాజస్థాన్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు



వలసొచ్చిన కొంత మంది కళాకారులు మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డారు.ఎండీఎంఏ, నల్లమందు వంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను పాన్ మసాలాలలో కలుపుకొని సేవిస్తున్నారు. సొంతూళ్లకు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు తమతో పాటు భారీ మొత్తంలో ఈ డ్రగ్స్‌ను తీసుకు వచ్చి, తోటి రాజస్థానీ కార్మికులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ వ్యవహారం జరుగుతున్నట్లు పక్కా సమాచారంతో ఈగల్ ఫోర్స్, స్థానిక పోలీసులను అప్రమత్తం చేసింది. నెల రోజులుగా ఈ బృందాలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాయి. ఈ క్రమంలో నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో కీలక నిందితుడు పట్టుబడ్డాడు.రూ. 15లక్షల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశారు. నిందితుడు రాజేందర్ 8వ తరగతి మధ్యలోనే మానేసి హైదరాబాద్ వచ్చి కార్పెంటర్, ఇంటీరియర్ డిజైనర్‌గా స్థిరపడ్డాడు. మత్తుకు బానిసైన అతను, రాజస్థాన్.. నాగౌర్ జిల్లాకు చెందిన సప్లయర్లు ధన్‌రాజ్, అనిల్, ముఖేష్ ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి నగరానికి తెచ్చేవాడు. ఇక్కడ గ్రాముకు రూ. 5 వేలు చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ప్రస్తుతం ప్రధాన సప్లయర్లు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ డ్రగ్స్‌ను కొనుగోలు చేస్తున్న పలువురు వినియోగ దారులను గుర్తించారు.

# ఎమ్మెల్యే ఆగ్రహం ఎవరి కోసమో బానిసలుగా పని చేయొద్దు

**వరదయ్యపాలెం(చిత్తూరు):** 'నన్ను కాదని, నాకు తెలియకుండా, ప్రొటోకాల్ లేని ఎవరి చేతనో ప్రభుత్వ భవనాలకు భూమిపూజ చేయిస్తారా? మీకు సిగ్గలేదా? మీరు అధికారులా.. పాలేగాళ్లా. ఎవరికోసమో బానిసలుగా పనిచేయొద్దు. భయపడి బతకొద్దు' అంటూ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆదిమూలం ధ్వజమెత్తారు. వరదయ్యపాలెంలో బుధవారం జరిగిన ప్రజాదర్బార్‌లో అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంకోసారి ప్రొటోకాల్ విస్మరించి అనధికార వ్యక్తుల చేత ప్రభుత్వ కార్యక్రమాలు చేపడితే హైకోర్టులో పిటిషన్ వేస్తానని హెచ్చరించారు. సంతకు వచ్చినట్టు వచ్చే వారు శాశ్వతం కాదని, తాను ఇక్కడే ఉంటానన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ చేపడితే విద్యుత్ శాఖ ఏఈ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులు గైర్హాజరు కావడం దారుణమన్నారు. వారిపై కలెక్టర్, సీఎండీకి ఫిర్యాదు చేస్తానని అన్నారు.



# చట్టాలు రాతిపై చెక్కిన శిల్పాలు కావు ఎంపీ షాకింగ్ కామెంట్స్

రాజమండ్రి, జనవరి8 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ)పై బీజేపీ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. విబ్ జీ రామ్ జీ పథకంపై ప్రతిపక్షలు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. చట్టాలు రాతిపై చెక్కిన శిల్పాలు కావని అందరూ గుర్తించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంలో కూడా అనేక సవరణలు చేసుకున్నామని ప్రస్తావించారు. (గురువారం) రాజమండ్రిలో పురందేశ్వరి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పురందేశ్వరి. మార్పులు తీసుకొచ్చాం. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో కూడా కొన్ని మార్పులు తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా శాశ్వత నిర్మాణ పనులు పెద్దగా జరగడం లేదని తెలిపారు. అందువల్లే మార్పులు చేయాల్సి వచ్చిందని అన్నారు. పలు రాష్ట్రాల్లో ఈ పథకం ద్వారా కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందడం లేదని తెలిపారు. ఈ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం



చేయాలని చాలా డిమాండ్లు ఉన్నాయని గుర్తుచేశారు. వికసిత్ భారత్ సాధించాలంటే వికసిత్ గ్రామాలు ఉండాలని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. గ్రామసభల్లో తీర్మానం చేయాలి. గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ముందుగా గ్రామసభల్లో తీర్మానం చేయాలని సూచించారు. తాజాగా ఉపాధి హామీ చట్టసవరణ ద్వారా 15 రోజుల్లోగా కూలి చెల్లించకుంటే జరిమానాతో కలిపి లబ్ధిదారుడికి అందజేస్తామని స్పష్టం చేశారు. విపత్తుల సమయంలోనూ రైతులను, సాధారణ ప్రజలను ఆదుకు నేందుకు ఈ నిధులు వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రస్తుతం ఈ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులు ఇస్తే రాష్ట్రా లు 40శాతం సమకూర్చుకోవాలని సూచించారు పురందేశ్వరి. నిధుల దుర్వినియోగం. దీని ద్వారా రాష్ట్రాలపై కూడా బాధ్యత ఉంటుందని తెలిపారు. పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లో నిధుల దుర్వినియోగం బయటపడిందని అన్నారు. పనిదినాలు ౧గా పెంచి చూపిస్తామని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షలు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వ్యవసాయ పనుల సమయంలో ఈ సవరణ ద్వారా పనులను తాత్కాలికంగా నిలుపుదల చేస్తామని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

# శ్రీకాళహస్తిలో రెచ్చిపోయిన దుండగులు భారీగా నగదు చోరీ

**తిరుపతి, జనవరి 8:** జిల్లాలోని శ్రీకాళహస్తి సురావారిపల్లెలో దొంగలు రెచ్చిపోయారు. గత అర్ధరాత్రి ఓ ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. దాదాపు రూ.15 లక్షల విలువైన నగలు, నగదును ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాతే దుండగులు ఈ చోరీకి పాల్పడినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రసాద్ నాయుడు అనే వ్యక్తి సూరావారిపల్లెలో నివాసం ఉంటున్నారు. తన అల్లుడి ఇరుముడి కోసం ప్రసాద్ చెన్నైకి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దుండగులు బుధవారం రాత్రి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. దాదాపు రూ.15 లక్షల సొత్తు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. ఉదయం పని చేసేందుకు వచ్చిన పనిమనిషి ఇంట్లో దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించింది. వెంటనే ఇంటి యజమాని ప్రసాద్ నాయుడితో పాటు.. పోలీసులకు సమాచారం అందించింది. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. క్లూస్ టీంతో కలిసి ఆధారాలను సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే బాధితులు ఇంటికి వచ్చి ఖచ్చితంగా ఎంత మేరకు నష్టం జరిగిందో చెప్పిన తర్వాతే పూర్తి వివరాలు తెలుస్తాయని శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐ వెంకటేష్ వెల్లడించారు. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే అర్ధరాత్రి దొంగతనం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.



# కూటమి సర్కార్‌పై జగన్ అసత్యాలు ప్రాజెక్టులపై తప్పుడు ఆరోపణలు

**అమరావతి, జనవరి8 :** రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో మాట్లాడారు జగన్ మోహన్ రెడ్డి. రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌అబద్ధాల రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లు వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగుసార్లే అన్ని నీళ్లు తెచ్చుకోగలిగాం. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్లు తీసుకునేందుకు..తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు. జూరాలతో 45 టీఎంసీలు తరలించేలా పనులు జరుగుతున్నాయి. 777 అడుగుల నుంచే లెఫ్ట్ పవర్‌హౌస్ ద్వారా..4 టీఎంసీల నీళ్లు తెలంగాణ ఖాళీ చేస్తున్న పరిస్థితి. మనకు నీళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాం. తెలంగాణలో



పవర్‌హౌస్ ద్వారా ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటున్నారు. తెలంగాణలో లిఫ్ట్‌లు, పవర్‌హౌస్‌తో రోజుకు 8 టీఎంసీలు తీసుకుంటున్నారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల పవర్‌హౌస్‌లు తెలంగాణే ఆపరేట్ చేస్తుంది. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికారు. అందుకే చంద్రబాబు నోరు మెదపలేని పరిస్థితి. మేం వచ్చే నాటికే తెలంగాణలో లిఫ్ట్‌ల పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవు'అని చెప్పుకొచ్చారు జగన్ మోహన్ రెడ్డి. రాయలసీమ పనులు కొనసాగించాం. '2021లో ప్రాజెక్టుల పనులు ఆపేయాలని చీ+ు ఆదేశించింది. అయినా పనులు చేస్తుంటే.. రూ.900 కోట్ల ఫైన్ వేసింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాయలసీమ పనులు కొనసాగించాం. ప్రభుత్వం మారగానే రాయలసీమ ఎత్తిపోతలకు చంద్రగ్రహణం పట్టింది. 800 అడుగుల్లోనే 3 టీఎంసీల నీళ్లు తీసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల చేపట్టాం. రూ.1000 కోట్లు ఖర్చు చేసి పనులు వేగవంతం చేశాం. రాయలసీమ ఎత్తిపోతల పూర్తయితే.. తనకు మంచిపేరు వస్తుందని తెలంగాణలో టీడీపీ కార్యకర్తలతో కేసులు వేయించారు. పోతిరెడ్డిపాడు నుంచి నీరు అందాలంటే 881 అడుగులు ఉంటే కాని నీరు రాదు. 854 అడుగులకు తగ్గితే కేవలం 7 వేల క్యూసెక్కులు మాత్రమే వస్తాయి. ఇరవై ఏళ్లలో కేవలం మూడు, నాలుగు సార్లు మాత్రమే.. కేటాయింపులకు సరిపడా నీళ్లు కిందకు వచ్చాయి. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో రాయలసీమ లిఫ్ట్ అవసరమైంది. శ్రీశైలంలో 802 అడుగుల నుంచే నీళ్లు తీసుకునేందుకు.. తెలంగాణ ప్రభుత్వం పనులు ప్రారంభించింది. 800 అడుగుల్లోపు ఉన్నా నీటిని తీసుకెళ్లడానికి పాలమూరు-రంగారెడ్డి మొదలు పెట్టారు. శ్రీశైలంలోకి నీళ్లు రాకముందే జూరాల నుంచి పలు ప్రాజెక్టుల ద్వారా నీటిని తరలించారు. 777 అడుగుల నుంచి శ్రీశైలం లెఫ్ట్ హౌస్ ద్వారా రోజుకు 4 టీఎంసీల నీళ్లు ఖాళీ చేస్తున్నారు. 20 ఏళ్లలో పోతిరెడ్డిరెడ్డి కింద 3, 4 సార్లు మాత్రమే కేటాయింపులకు సరిపడా నీళ్లు రాయలసీమకు అందాయి. నీళ్లు లేక ఏపీ ప్రజలు అల్లాడుతున్నారు. లిఫ్ట్‌లు, పవర్‌హౌస్‌ల ద్వారా రోజుకు 8 టీఎంసీల నీళ్లు ఖాళీ చేస్తున్నారు' అని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అన్నీ వదిలేశారు..' మనం రోజుకు 0.6 టీఎంసీల నీళ్లు మాత్రమే వాడుకోగలం. ఈ రకంగా తెలంగాణ నీళ్లు వాడుతుంటే ఎప్పుడు నీళ్లు మనకు అందుతాయి. ఎప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు నిండుతుంది. చిత్తూరు జిల్లాలో పుట్టిన చంద్రబాబు సీఎం ఉంటూ ఏమైనా ఆలోచించారా?. పారిశ్రామిక ప్రగతిపై దుష్ప్రచారం చేస్తున్నారు. పరిశ్రమల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారు. అప్పుల్లో గిన్నిస్ రికార్డులకు ఎక్కారు. తనపై గౌరవంతో రాయలసీమ ఎత్తిపోతల ఆపారని.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. రాయలసీమ ప్రజలకు చంద్రబాబు విలన్‌లా మారారు' అని జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు.

# వైసీపీకి ధీటుగా బదులివ్వండి మంత్రులకు లోకేష్ కీలక సూచనలు



**అమరావతి, జనవరి 8:** వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి - సంక్షమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు. మంత్రులు ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# మూడేళ్ల తర్వాత కాదు ఇప్పుడే రా చూసుకుందాం

**అనంతపురం, జనవరి 8:** రాయలసీమ పౌరుషంపై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేతిరెడ్డి వ్యాఖ్యలు రాయలసీమ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. 'నేను రాయలసీమ బిడ్డనే.. నాకు పౌరుషం ఉంది. కానీ కేతిరెడ్డి కుటుంబానికే పౌరుషం లేదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు మూడేళ్ల తర్వాత చూస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారని, దమ్ముంటే ఇప్పుడే రావాలని సవాల్ విసిరారు. 'మూడేళ్ల తర్వాత కాదు.. ఇప్పుడే చూసుకుందాం రండి' అంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. రాయలసీమకు పౌరుషం లేదని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడటం దురహంకారమని, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాయలసీమ ప్రజలు చెప్పులతో కొడతారని జేసీ హెచ్చరించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఉప్పు కారం తిన్న



కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇప్పుడు ఎక్కడ? ఆయన కొడుకులు ఎక్కడున్నారు? అంటూ ప్రశ్నించారు. ధర్మవరంలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 'గుడ్ మార్నింగ్' అంటూ షో చేయడం తప్ప ప్రజలకు ఏం చేశారని విమర్శించారు. 'పౌరుషం లేని మీరు రాయలసీమ పౌరుషం గురించి మాట్లాడతారా?' అంటూ మండిపడ్డారు. నీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ రాజకీయాలు చేస్తే రైతులే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేతిరెడ్డి వద్ద ఉన్న కార్లు, గుర్రాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయుడు మంచివారు కాబట్టే ఇప్పటి వరకు ఓపికగా ఉన్నామని, అభివృద్ధి కోసం ఆయన తిరుగుతుంటే.. వైసీపీ నేతలు రప్పా రప్పా అంటూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇంకోసారి రాయలసీమ పేరు తీస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. దమ్ముంటే రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు రావాలని.. చంద్రబాబు ఏం చేశారో?.. జగన్ ఏం చేశారో? ప్రజల ముందు తేలుద్దాం అంటూ జేసీ ఛాలెంజ్ విసిరారు. చీము, రక్తం ఉంటే తాడిపత్రికి రావాలన్నారు. అవసరమైతే మళ్లీ జైలుకి వెళ్లడానికి కూడా సిద్ధమేనని జేసీ స్పష్టం చేశారు. కేతిరెడ్డి కుటుంబం రాయలసీమ ప్రజలను తక్కువ అంచనా వేస్తే తగిన ఫలితం తప్పదని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.

# అనంత కోర్టుకు బాంబు బెదిరింపు పోలీసులు అలెర్ట్

**అనంతపురం, జనవరి 8:** అనంతపురం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ కలకలం రేపింది. రికార్డ్ అసిస్టెంట్, ఫస్ట్ క్లాస్ జిల్లా అడిషనల్ మెజిస్ట్రేట్‌లకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే అక్కడకు చేరుకుని డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌తో కలిసి జిల్లా కోర్టు పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కోర్టు భవనం అంతా పోలీసులు గాలింపు చర్యలు నిర్వహించారు. భద్రతా కారణాల దృష్ట్యా కోర్టులో ఉన్న ప్రజలందరినీ బయటికి పంపి మరీ తనిఖీలను కొనసాగించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ మెయిల్ ఎవరు పంపారు?.. ఎక్కడి నుంచి వచ్చింది? అనే దానిపై ఆరా తీస్తున్నారు. మరోవైపు ఈ ఘటనతో అనంతపురం జిల్లా కోర్టు పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసుల తనిఖీలు పూర్తయ్యే వరకు కోర్టు కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. బాంబు బెదిరింపునకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. అటు ఏలూరు కోర్టు కాంప్లెక్స్‌కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. మధ్యాహ్నం 1:35 గంటలకు మెయిల్ రావడంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు కోర్టు కాంప్లెక్స్‌కు చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అలాగే బాంబు స్క్వాడ్‌కు సమాచారం అందించారు. కోర్టులో ఉన్న సిబ్బంది, న్యాయవాదులు, కక్షదారులు అందరినీ పోలీసులు బయటకు పంపించేశారు.



# టీటీడీ పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**అమరావతి, జనవరి 08:** పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు,



పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగుపరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది.

# అమరావతిలో భారీ ఎన్టీఆర్ విగ్రహం డిజైన్ల పరిశీలన

అమరావతి, జనవరి 8: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) భారీ విగ్రహం , స్మృతివనం ఏర్పాటుకు సంబంధించిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం) సచివాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించి ఏర్పాటు చేసిన వివిధ నమూనా డిజైన్లను మంత్రులు పరిశీలించారు. విగ్రహంతో పాటు స్మృతివనం ఇతర డిజైన్లనూ ఫైనలైజ్ చేసేందుకు ఈ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామంలో కొండపై భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విగ్రహం సుమారు 3500 టన్నుల కంచు తో తయారు చేయనున్నారు. విగ్రహాలకు సంబంధించి ప్రాజెక్టు నివేదిక



ప్రాజెక్టు పరిధిని మంత్రి వర్గ ఉపసంఘం సమీక్షించింది. నమూనా విగ్రహం కొలతలు, భంగిమతో సహా విగ్రహ వివరాలపై తుది నిర్ధారణ చేయనున్నట్లు తెలుస్తోంది. విగ్రహం ఏర్పాటును పర్యవేక్షంచే బాధ్యతలను అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏజీఐసీఎల్)కు సర్కార్ అప్పగించింది. సబ్ కమిటీ సమావేశంలో డిజైన్లు, స్థలం, నిర్మాణ ప్రణాళికలపై వివరంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్ హాజరయ్యారు. అలాగే మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ( ఎండీ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కాగా... ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి రాజధానిని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. త్వరలోనే డిజైన్లు ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# తిలక్ వర్మ స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు



టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి కొద్దిరోజుల ముందే యువ బ్యాటర్ తిలక్ వర్మ ఎమర్జెన్సీ సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. కోలుకోవడానికి కనీసం నెల రోజులు పడుతుందని అంచనా వేస్తుండటంతో, అతను టోర్నీకి దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిడిల్ ఆర్డర్‌లో తిలక్ లేని లోటును పూడ్చేందుకు బీసీసీఐ సెలెక్టర్ల ముందున్న ఆప్షన్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.తిలక్ వర్మ గాయం ఉ టీమిండియాకు ఎదురుదెబ్బ: విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న సమయంలో తిలక్ వర్మ తీవ్రమైన కడుపు నొప్పితో రాజ్‌కోట్‌లోని ఆసుపత్రిలో చేరాడు. అతనికి 'టెస్టిక్యులర్ టోర్షన్ శస్త్రచికిత్స విజయవంతంగా జరిగినప్పటికీ, వరల్డ్ కప్ నాటికి అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడంపై సందిగ్ధత నెలకొంది. ఇప్పటికే ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో తిలక్ కీలక సభ్యుడు.తిలక్ స్థానంలో రేసులో ఉన్న ఆటగాళ్లు:1. శుభ్‌మన్ గిల్ : అందరి దృష్టి ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ మీద ఉంది. వన్డే, టెస్టులకు కెప్టెన్‌గా ఉన్న గిల్‌ను ఆశ్చర్యకరంగా టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్ నుంచి తప్పించారు. అయితే తిలక్ గాయపడటంతో, గిల్‌ను మళ్ళీ జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అతను ఓపెనర్‌గానే కాకుండా నంబర్ 3లో కూడా బ్యాటింగ్ చేయగలడు.తొలి వన్డే నుంచి రోహిత్ ఔట్.. కన్నింగ్ గేమ్ మొదలెట్టేసిన గంభీర్2. శ్రేయస్ అయ్యర్ : అనుభవజ్ఞుడైన శ్రేయస్ అయ్యర్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల ముంబై తరపున ఆడుతూ మెరుపు హాఫ్ సెంచరీ బాదాడు. మిడిల్ ఆర్డర్‌లో స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కోగలడు కాబట్టి, తిలక్ స్థానానికి ఇతను సరైన ప్రత్యామ్నాయం కాగలడు.3. రియాన్ పరాగ్: యువ ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ కూడా సెలెక్టర్ల జాబితాలో ఉన్నాడు. బ్యాటింగ్ తో పాటు బౌలింగ్‌లోనూ ఉపయోగపడటం ఇతని అదనపు బలం. తిలక్ లాగే ఇతను కూడా పార్ట్ టైమ్ బౌలర్‌గా కీలక వికెట్లు తీయగలడు.4. సర్ఫరాజ్ ఖాన్ : డొమెస్టిక్ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న సర్ఫరాజ్ ఖాన్‌ను టీ20ల్లోకి కూడా తీసుకురావాలని కొందరు మాజీలు సూచిస్తున్నారు. మిడిల్‌ఆర్డర్‌లో ఇన్నోవేటివ్ షాట్లతో వేగంగా పరుగులు రాబట్టడం ఇతని ప్రత్యేకత.చివరి నిర్ణయం ఎవరిది?టాప్ ఆర్డర్‌లో ఇషాన్ కిషన్, సంజు శాంసన్ వంటి వారు ఇప్పటికే ఉన్నందున, మిడిల్ ఆర్డర్ స్థిరత్వం కోసం శ్రేయస్ అయ్యర్ లేదా గిల్‌లో ఒకరికి మొగ్గు చూపే అవకాశం ఉంది. బీసీసీఐ మెడికల్ టీమ్ ఇచ్చే రిపోర్టు ఆధారంగా తిలక్ వర్మ భవితవ్యం తేలనుంది.

# రూ.10 వేలతో స్టార్ట్ చేస్తే.. రూ.1.54 కోట్ల నిధి వచ్చింది! ఇది కదా మ్యూచువల్ ఫండ్ మ్యాజిక్ అంటే.




చాలా మంది మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు చాలా వేగంగా రాబడి రావాలని కోరుకుంటారు. కానీ నిజంగా పెద్ద మొత్తంలో రాబడి రావాలంటే దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టడం ద్వారా వస్తాయి. అలా అద్భుతమైన రాబడి ఇచ్చిన ఓ మ్యూచువల్ ఫండ్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక పెట్టుబడిదారుడు 20 సంవత్సరాల క్రితం ాదీ× ఫోకస్డ్ ఫండ్ నెలవారీ రూ.10,000 ాఖ్రూని ప్రారంభించి ఉంటే, అదే పెట్టుబడి నేడు సుమారు రూ.1.54 కోట్ల కార్పస్‌కు పెరిగి ఉండేది. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టడం వల్ల అద్భుతమైన ఫలితాలు లభిస్తాయని ఇది స్పష్టంగా సూచిస్తుంది.ాదీ× ఫోకస్డ్ ఫండ్ అతిపెద్ద బలం దాని స్థిరమైన పనితీరు. గత 3, 5, 10, 20 సంవత్సరాలలో ఈ ఫండ్ ాఖ్రూల ద్వారా స్థిరంగా 16 శాతం కంటే ఎక్కువ వార్షిక రాబడిని అందించింది. ఇది అన్ని ప్రధాన కాలపరిమితులలో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించే ఏకైక ాదీ× ఫండ్‌గా నిలిచింది. ఈ ఫండ్ వివిధ కాలపరిమితులలో పెట్టుబడిదారులకు విభిన్న రాబడిని అందించింది. ఉదాహరణకు 3 సంవత్సరాల ాఖ్రూ 18.56 శాతం జూా+=ను, 5 సంవత్సరాల ాఖ్రూ 16.04 శాతం జూా+=ను, 10 సంవత్సరాల ాఖ్రూ 16.09 శాతం జూా+=ను అందించింది. ఇంకా 20 సంవత్సరాల రాబడి విషయానికి వస్తే ఇది పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. ఈ ఫండ్ కేవలం ాఖ్రూలలోనే కాకుండా ఒకేసారి పెట్టుబడులు పెట్టడంలో కూడా బలమైన ట్రాక్ రికార్డ్ కలిగి ఉంది.ఈ ఫండ్ ఎలా పెట్టుబడి పెడుతుంది?ాదీ× ఫోకస్డ్ ఫండ్ ఒక ప్రత్యేకమైన పెట్టుబడి వ్యూహాన్ని అనుసరిస్తుంది. ఇది గరిష్టంగా 30 కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. ఫండ్ మేనేజర్ అత్యధిక విశ్వాసం కలిగి ఉన్న స్టాక్‌లను మాత్రమే ఎంచుకుంటుంది. ఈ ఫండ్ ఎల్లప్పుడూ తన నిధులలో కనీసం 65 శాతం స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంది. అవసరమైన విధంగా లార్జ్, మిడ్, స్మాల్-క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడి పెడుతుంది.

# యాషెస్ సిరీస్‌లో ఆసీస్ ఘన విజయం



యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా ఘనంగా ముగించింది. స్వదేశంలో జరిగిన 2025-2026 ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-1 తేడాతో కైవసం చేసుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ద్వారా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఉస్మాన్ ఖవాజాకు(ఖంఝఅ ఖష్ఘుఝయి)సిరీస్ విజయంతో ఘనమైన వీడ్కోలు పలికింది. కాగా, రెండో ఇన్నింగ్స్‌లో 302/8తో ఐదో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 342 రన్స్‌కు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ కేవలం 5 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది.ఛేదనలో ఆస్ట్రేలియా ఓపెనర్లు ట్రావిస్ హెడ్(29), జాక్ వెదర్‌లాండ్(34) శుభారంభాన్నిచ్చారు. తదతనంతరం వచ్చిన బ్యాటర్లు లబుషేన్(37) మినహా ఎవరు రాణించలేదు. కెప్టెన్ స్టీవ్ స్మిత్(12), కెరీర్‌లోనే చివరి మ్యాచ్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(6) నిరాశపరిచారు. అలెక్స్ కేరీ(16), కామెరూన్ గ్రీన్(22) నాటౌట్‌గా నిలిచి విజయాన్ని అందించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్(3/42) రాణించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్384, ఆసీస్ 567 రన్స్‌కు ఆలౌటయ్యాయి. 26 వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో(163) మెరిసిన ట్రావిస్ హెడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

# మరో సంచలన నిర్ణయానికి సిద్ధమవుతున్న కేంద్రం




బ్యాంకింగ్ రంగంలో మరో సంచలనానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. రెండో విడత బ్యాంకుల మెగా విలీనం చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. గతంలో పలు ప్రభుత్వ రంగ బ్యాంకులను కేంద్రం విలీనం చేయగా.. ఇప్పుడు మలి దశ విడతలో భాగంగా మరో రెండు పెద్ద బ్యాంకులను విలీనం చేసి ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. గతంలో పది ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండగా.. వాటిని నాలుగుకు తగ్గించింది. దేశంలో రెండే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండాలనే ఉద్దేశంతో ఇప్పుడు రెండో దశలో భాగంగా మరో రెండు బ్యాంకులను విలీనం చేయనుందని తెలుస్తోంది. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.ఒక్కటి కానున్న ఆ రెండు బ్యాంకులు..?యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక్కటి కానున్నాయి. ఈ రెండు బ్యాంకులను కేంద్రం విలీనం చేయనుందని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇదే జరిగితే దేశంలో ఎస్‌బీఐ తర్వాత అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులుగా అవి నిలవనున్నాయి. త్వరలో ఈ మెగా విలీనం జరగనుందని ఇండియన్ టెక్ అండ్ ఇన్‌ఫ్రా తన సోషల్ మీడియా అకౌంట్లో పోస్ట్ చేసింది. దీంతో ఈ పోస్ట్ ఇప్పుడు బ్యాంకింగ్ రంగంలో సంచలనంగా మారింది. పాఠశాలల సెలవులు పొడిగింపు!సైబర్ మోసగాళ్ళు ప్రతిరోజూ కొత్త పద్ధతులను ప్రయత్నిస్తారు. ఫిషింగ్ ఒక సాధారణ పద్ధతి. మిమ్మల్ని మీరు సురక్షతంగా ఉంచుకోవడానికి ఏదైనా తెలియని లింక్‌పై క్లిక్ చేసే ముందు ఆలోచించండి. బ్యాంక్ వివరాలు, ాఖ్రూ, జఎఎ వంటి ముఖ్యమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు. మీరు ఏదైనా తప్పు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయండి. దీనితో పాటు ఎల్లప్పుడూ 2-కారకాల ప్రామాణీకరణను ప్రారంభించి ఉంచండి. యాంటీవైరస్‌ను కూడా ఉపయోగించండి. మీ చిన్న జాగ్రత్త మిమ్మల్ని పెద్ద మోసం నుండి కాపాడుతుంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. బడ్జెట్‌లో ఈ విలీనం గురించి కీలక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. లేదా ఆలోపే దీని గురించి ప్రకటన వచ్చే అవకాశముందని సమాచారం.ఈ బ్యాంకులు కూడా విలీనం..?ఇక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వంటి బ్యాంకులను కూడా ఇతర బ్యాంకుల్లో విలీనం చేయడం లేదా ప్రైవేటీకరించవచ్చని చెబుతున్నారు. గతంలో బ్యాంకుల విలీనం వల్ల ప్రయోజనం చేకూరిందని, బ్యాంకుల లాభదాయకత పెరిగిందని ప్రభుత్వం చెబుతోంది. అందుకే రెండో విడతలో మరికొన్ని బ్యాంకులను విలీనం చేసేందుకు సిద్ధమవుతోంది. బ్యాంకుల విలీనం అనేది దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూర్చుతుందని ప్రభుత్వం అంటుండగా.. బ్యాంక్ సంఘాలు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నాయి. బ్యాంకుల విలీనం వల్ల కస్టమర్లకు పలు సమస్యలు ఎదురవుతాయి. చెక్ బుక్స్, ఐఎఫ్‌సీ కోడ్, బ్యాంక్ పాస్‌బుక్‌లు వంటివి మారతాయి. అలాగే ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్స్ కూడా మారిపోతాయి. దీని వల్ల కస్టమర్లు కొన్నిరోజులు ఇబ్బందులు ఎదుర్కొంటారు. బ్యాంకుల విలీనంపై కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందా..? లేదా బ్యాంకు సంఘాల ఒత్తిడికి తగ్గుతుందా..? అనేది చూడాలి.

# తొలి వన్డేకు టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ సిద్ధం.





వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరగనున్న తొలి వన్డేకోసం భారత తుది జట్టు దాదాపు ఖరారైంది. ఈ మ్యాచ్‌కు ముందు సోషల్ మీడియాలో ఒక ఆసక్తికర చర్చ నడుస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో విభేదాలు ఉన్నాయని భావించే ఇద్దరు సీనియర్ ఆటగాళ్లకు ఈ జట్టులో చోటు దక్కడం విశేషం. టాస్ సమయంలో తుది జట్టుపై స్పష్టత రానున్నప్పటికీ, ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం భారత్ బలమైన జట్టుతో బరిలోకి దిగనుంది.గంభీర్ 'శత్రువుల'కు చోటు..?కోచ్ గౌతమ్ గంభీర్, సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మధ్య సత్సంబంధాలు లేవని కొందరు విమర్శకులు, అభిమానులు భావిస్తుంటారు. గంభీర్ కోచ్ అయిన తర్వాత ఫామ్‌లో ఉన్నప్పటికీ కోహ్లీని పక్కన పెడతారని, రోహిత్ విషయంలోనూ అలాగే జరుగుతుందని ప్రచారం జరిగింది. అయితే, వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ వన్డే సిరీస్ కోసం వీరిద్దరినీ జట్టులోకి తీసుకున్నారు.తొలి వన్డే నుంచి రోహిత్ ఔట్.. కన్నింగ్ గేమ్ మొదలెట్టేసిన గంభీర్వన్డే క్రికెట్‌లో రోహిత్, విరాట్ రికార్డులు తిరుగులేనివి. ఒత్తిడిలోనూ మ్యాచ్‌ను మలుపు తిప్పే సత్తా కోహ్లీకి ఉంటే, టాప్ ఆర్డర్‌లో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడటం రోహిత్ శైలి. జట్టు ప్రయోజనాల దృష్ట్యా పాత అంచనాలను పక్కన పెట్టి వీరిద్దరినీ ఎంపిక చేసినట్లు సమాచారం.బ్యాటింగ్ ఆర్డర్: దూకుడు, లోతు.భారత బ్యాటింగ్ లైన్‌అప్ పవర్‌ప్లేలో దూకుడుగా ఆడేలా డిజైన్ చేశారు. మిడిల్ ఆర్డర్‌లో యువ రక్తం, అనుభవం కలిసిన ఆల్ రౌండర్లతో జట్టు బలంగా కనిపిస్తోంది. 8వ నంబర్ వరకు బ్యాటింగ్ చేసే ఆటగాళ్లు ఉండటం వల్ల, టీమిండియా ఆరంభంలో వికెట్లు కోల్పోయినా కోలుకునే అవకాశం ఉంటుంది. న్యూజిలాండ్ క్రమశిక్షణతో కూడిన బౌలింగ్‌ను ఎదుర్కోవడానికి ఈ 'డెప్త్' కీలకం కానుంది.బౌలింగ్ విభాగం: అన్ని దశలకు అనుకూలం..వడోదర పిచ్‌ను దృష్టిలో ఉంచుకుని బౌలింగ్ యూనిట్‌ను సిద్ధం చేశారు. ప్రధాన పేసర్ జట్టును ముందుండి నడిపిస్తే, అతనికి తోడుగా డెత్ ఓవర్లలో స్పెషలిస్ట్ అయిన లెఫ్ట్ ఆర్మ్ సీమర్ అండగా ఉంటాడు. స్పిన్ విభాగంలో ఇద్దరు రిస్ట్ స్పిన్నర్లు మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడానికి సిద్ధంగా ఉన్నారు. ఒక ఆల్ రౌండర్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో జట్టుకు అదనపు బలాన్ని ఇస్తారు.టాస్ కీలకం..పిచ్ పరిస్థితి, మంచు ప్రభావం వంటి అంశాల ఆధారంగా టాస్ సమయంలో తుది జట్టులో చిన్నపాటి మార్పులు ఉండే అవకాశం ఉంది. వడోదర వాతావరణాన్ని బట్టి వ్యూహాలను మార్చుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది

# ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలోకి రూ.46,715 ఇది నిజమేనా



దేశంలోని ప్రతి పౌరుడి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం రూ.46,715 జమ చేస్తోందని పేర్కొంటూ ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ఒక సందేశం వైరల్ అవుతోంది. దేశంలో ఆర్థిక సంక్షభాన్ని తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుందని కూడా ఈ వైరల్ సందేశం చెబుతోంది. ఈ వాదనను ప్రజలు విస్తృతంగా షేర్ చేస్తున్నారు. అయితే భారత ప్రభుత్వ అధికారిక సంస్థ అయిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ాా×దీ) ఫ్యాక్ట్ చెక్ బృందం ఈ వైరల్ వాదనను పరిశీలించి, ఇది పూర్తిగా నకిలీదని ప్రకటించింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అటువంటి పథకాన్ని ప్రకటించలేదని లేదా అటువంటి పథకాన్ని ప్రారంభించలేదని ాా×దీ స్పష్టం చేసింది.ఈ సందేశంలో "సపోర్ట్ కోసం రిజిస్టర్ చేసుకోండి" అనే లింక్ కూడా ఉంది. అయితే, ఈ వైరల్ సందేశం పూర్తిగా నకిలీ. ఇటువంటి లింక్‌లు సాధారణంగా ఫిషింగ్ కోసం ఉపయోగిస్తుంటారని పీఐబీ తెలిపింది. ఫిషింగ్ అంటే మోసం ద్వారా మీ వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంక్ వివరాలను పొందడానికి ప్రయత్నించడం. ఇందులో స్కామర్‌లు రిజిస్ట్రేషన్ పేరుతో మీ అన్ని ముఖ్యమైన సమాచారాన్ని సేకరిస్తారు.ఆ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. పాఠశాలల సెలవులు పొడిగింపు!సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నకిలీ సందేశాలను నమ్మవద్దని, నిజం తెలుసుకోవడానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ పోర్టల్‌ను తనిఖీ చేయాలని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. దేశ పౌరుల భద్రత కోసం ఏదైనా అనుమానాస్పద లింక్‌లో మీ బ్యాంక్ వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకుండా ఉండండి. ఆ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. పాఠశాలల సెలవులు పొడిగింపు!సైబర్ మోసగాళ్ళు ప్రతిరోజూ కొత్త పద్ధతులను ప్రయత్నిస్తారు. ఫిషింగ్ ఒక సాధారణ పద్ధతి. మిమ్మల్ని మీరు సురక్షతంగా ఉంచుకోవడానికి ఏదైనా తెలియని లింక్‌పై క్లిక్ చేసే ముందు ఆలోచించండి. బ్యాంక్ వివరాలు, ాఖ్రూ, జఎఎ వంటి ముఖ్యమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు. మీరు ఏదైనా తప్పు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయండి. దీనితో పాటు ఎల్లప్పుడూ 2-కారకాల ప్రామాణీకరణను ప్రారంభించి ఉంచండి. యాంటీవైరస్‌ను కూడా ఉపయోగించండి. మీ చిన్న జాగ్రత్త మిమ్మల్ని పెద్ద మోసం నుండి కాపాడుతుంది.

# ఆయనకు తలవంచి పాదాభివందనం చేస్తా



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సినిమాలతో కంటే వివాదాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచారు.. ఒకప్పుడు క్లాసిక్, ట్రెండ్ సెట్టర్ మూవీస్ తెరకెక్కించిన రామ్ గోపాల్ వర్మ.. ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. దర్శకుడిగా ఒక వెలుగు వెలిగిన ఆర్జీవీ.. ఇప్పుడు అంతగా సక్సెస్ లు అందుకోలేకపోతున్నారు. ఆయన ఏం చేసినా అది ఓ పెద్ద వార్తే అవుతుంది. వివాదం లేకుండా వర్మ ఉండలేరు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలతోనే కాదు తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలవడం అనేది వర్మకే సాధ్యం.. తాజాగా రామ్ గోపాల్ వర్మ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. రామ్ గోపాల్ వర్మ ఓ దర్శకుడి గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఆ డైరెక్టర్ కాళ్ల మీదపడి పాదాభివందనం చేస్తా అని అన్నారు వర్మ. ఇంతకూ ఆయన ఎవరో గురించి చెప్పారంటే..అతని వల్ల రూ. 20 లక్షల నష్టం.. ఆ జబర్దస్త్ కమెడియన్ నిజస్వరూపం బయటపెట్టిన షేకింగ్ శేషతాజాగా ఓ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ.. లెజెండరీ దర్శకుడు కే.విశ్వనాథ్ గారి క్లాసిక్ చిత్రం శంకరాభరణం తనపై, తన కెరీర్‌పై చూపిన అద్భుతమైన ప్రభావాన్ని పంచుకున్నారు. వేటగాడు, అడవి రాముడు, డ్రైవర్ రాముడు వంటి కమర్షియల్ చిత్రాలు ఆధిపత్యం చెలాయించే సమయంలో శంకరాభరణం విడుదలైందని, అది సంప్రదాయబద్ధమైన సంగీతంతో, శంకరశాస్త్రి, మంజు భార్గవి వంటి పాత్రలతో ప్రేక్షకులందరినీ, ముఖ్యంగా తనలాంటి విద్యార్థులను అబ్బురపరిచిందని ఆయన వివరించారు. ఆ చిత్రం కేవలం ఒక కళాఖండం కాదని, సంప్రదా౯ానికి, భారతీయ సంస్కృతికి ఒక ప్రత్యక్ష నిదర్శనమని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆచారానికి మరో పేరేంటి అంటే శంకరాభరణం" అని ఆయన పేర్కొన్నారు.శంకరాభరణం చిత్రంలోని ఒక దృశ్యం రామ్ గోపాల్ వర్మకు చాలా ఇష్టమని. వెలుగులో ఉన్న ఒక గొప్ప వ్యక్తి, పాశ్చాత్య సంగీత ప్రభావంతో తన మార్గాన్ని కోల్పోయినప్పుడు, ఒక శిష్యురాలు తనను తిరిగి వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది. ఈ సన్నివేశాన్ని వర్ణించే క్రమంలో, పాశ్చాత్య సంగీతపు తుఫానుకు రెపరెపలాడుతున్న సత్ సాంప్రదాయ భారతీయ సంగీత జ్యోతిని కాపాడటానికి తన చేతులు అడ్డుపెట్టిన ఆ మహా మనిషికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని వర్మ ఒక కవితాత్మకంగా చెప్పుకొచ్చారు.

# ప్రభాస్‌తో ఉన్న ఈ అమ్మాయి ఎవరో తెలుసా



ప్రభాస్ అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తోన్న చిత్రం ది రాజాసాబ్. మారుతి తెరకెక్కించిన ఈ ఫాంటసీ హారర్ థ్రిల్లర్ సంక్రాంతి పండగ కానుకగా జనవరి 09న ప్రేక్షకుల ముందుకు రానుంది. సలార్, కల్కి వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత వస్తోన్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే ది రాజాసాబ్ మూవీ నుంచి రిలీజైన సాంగ్స్, ట్రైలర్స్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ది రాజాసాబ్ ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ ప్రభాస్ తో రొమాన్స్ చేయనున్నారు. ఇదిలా ఉంటే 'ది రాజా సాబ్ఞ విడుదలకు ముందు ప్రభాస్ ఇటీవల హైదరాబాద్‌లోని తన జూబ్లీ హిల్స్ నివాసంలో కొంత మంది అభిమానులను కలిశారు. అందులో శ్రీలేఖ అనే ఒక లేడీ ఫ్యాన్ కూడా ఉంది. ఈ సందర్భంగా ప్రభాస్ ఆమెను ఎలా ట్రీట్ చేశాడో వివరిస్తూ ఆ లేడీ ఫ్యాన్ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఆమె పోస్ట్ ప్రకారం తనతో పాటు కలిసేందుకు అభిమానులందరినీ ప్రభాస్ ఎంతో సాదరంగా రిసీవ్ చేసుకున్నాడు. తనే స్వయంగా గేటు వద్దకు వచ్చి ఆహ్వానం పలికాడట.'జై బాలయ్య' అంటూ థియేటర్ దగ్గర రచ్చ చేసిన టాలీవుడ్ స్టార్ నటి 'ప్రభాస్ ని ఆయన ఇంట్లో కలవడం ఒక అభిమానిగా నాకు మర్చిపోలేని జ్ఞాపకం. ఆయన మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా మాట్లాడించాడు. నిజాయితీగా చెప్పాలంటే ఆయనే స్వయంగా గేటు దగ్గరకు వచ్చి మాకు స్వాగతం పలికాడు. ఆ తర్వాత వెంట పెట్టుకుని ఇంట్లోకి తీసుకెళ్లాడు. ప్రతి ఒక్కరి క్షమ సమాచారాలు అడిగి తెలుసుకున్నాడు. నిజంగా ప్రభాస్ చాలా డౌన్ టు ఎర్త్. నేను ఆయనకు ఒక భగవద్గీత పుస్తకం, ఆయన పెంపుడు జంతువుకు చిన్న బహుమతులు బహుమతిగా ఇచ్చాను. ఆయనను ఇంత దగ్గరగా కలవడం, ఆయనతో సమయం గడపడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఇంతకన్నా ఇంకేం కావాలి?' అంటూ తన ఆనందానికి అక్షర రూపమిచ్చిందీ లేడీ ఫ్యాన్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతోంది. ముఖ్యంగా ప్రభాస్ అభిమానులు ఈ వీడియోను బాగా వైరల్ చేస్తున్నారు.

# విజయ్ సినిమాని సడెన్‌గా ఇలా వాయిదా వేశారేంటి




కోలీవుడ్ స్టార్ విజయ్ నటించిన తాజా చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందు అనూహ్యంగా అడ్డంకులు ఎదుర్కొంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావించారు. అయితే సెన్సార్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో విడుదలపై అనిశ్చితి నెలకొంది. విడుదలకు మరికొన్ని గంటలే మిగిలి ఉన్న సమయంలోనే సినిమాను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, త్వరలోనే కొత్త విడుదల తేదీని వెల్లడిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో అభిమానులు, ప్రేక్షకులు చూపుతున్న ప్రేమ, ఉత్సాహం తమకు ఎంతో విలువైనదని పేర్కొంటూ, కొంత ఓపికతో వేచి ఉండాలని విజ్ఞప్తి చేసింది.'జన నాయగన్' విజయ్ కెరీర్‌లో చివరి చిత్రంగా ప్రచారం పొందుతున్న నేపథ్యంలో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో సమస్యలు తలెత్తడం మేకర్స్‌కు తలనొప్పిగా మారింది. గత ఏడాది డిసెంబరులో ఈ సినిమాను సెన్సార్‌కు పంపినప్పుడు, కొన్ని సన్నివేశాలు మరియు డైలాగ్స్‌పై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కొన్ని సీన్స్ తొలగించాలని, మరికొన్ని డైలాగ్స్‌ను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు సూచించినట్లు సమాచారం. సూచనల మేరకు మార్పులు చేసిన అనంతరం మళ్లీ సినిమాను సెన్సార్‌కు సమర్పించినప్పటికీ, బోర్డు నుంచి స్పష్టమైన స్పందన రాకపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టమైంది. ఈ నేపథ్యంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. సెన్సార్ జాప్యంపై అత్యవసర పిటిషన్ దాఖలు చేసి, విడుదలకు అనుమతి ఇవ్వాలంటూ కోరింది. బుధవారం ఈ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు జరిగాయి. సెన్సార్ బోర్డు తరఫున సొలిసిటర్ జనరల్, నిర్మాణ సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది పరాశరన్ వాదనలు వినిపించారు. ఇరు పక్షల వాదనలు విన్న జస్టిస్ ఆశా తీర్పును రిజర్వ్ చేస్తూ, జనవరి 9 ఉదయం నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు. కోర్టు తీర్పు వెలువడేలోపు స్పష్టత లేకపోవడంతో, సినిమా విడుదలను తాత్కాలికంగా వాయిదా వేయాల్సి వచ్చిందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ ఒకేసారి విడుదల కావాల్సిన 'జన నాయగన్' ప్రస్తుతం పోస్ట్‌పోన్ అయింది. హైకోర్టు తీర్పు వచ్చిన అనంతరం పరిస్థితిని బట్టి కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశముందని మేకర్స్ సూచిస్తున్నారు.

# నాలుగు పదుల వయసులోనూ తగ్గని స్టార్ హీరోయిన్ క్రేజ్



సినీ పరిశ్రమలో ఏ నటికైనా విజయాలు ఉంటేనే గౌరవం దక్కుతుంది, అవకాశాలు కూడా ఉంటాయి. అయితే మూడు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కాపాడుకుంటూ వస్తున్న ఆ అందాల భామ, ఇప్పుడు కెరీర్‌అబశ్రీశ్రీలో ఒక క్లిష్టమైన దశను ఎదుర్కొంటోంది.నాలుగు పదుల వయసులోనూ తగ్గని స్టార్ హీరోయిన్ క్రేజ్.. ఆ రెండు సినిమాలపైనే ఆశలన్నీఒకప్పుడు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని, ఆ తర్వాత కాస్త వెనకబడిన తరుణంలో 'పొన్నియిన్ సెల్వన్ఞ రూపంలో అదృష్టం వరించి మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించింది. అజిత్, విజయ్, కమల్ హాసన్ వంటి బడా స్టార్లతో అవకాశాలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ ఫలితాలు మాత్రం ఆమెకు నిరాశనే మిగుల్చుతున్నాయి. ప్రస్తుతం ఈ పెళ్లి కాని ముద్దుగుమ్మ మార్కెట్ కాస్త డల్‌గా ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ స్టార్ హీరోయిన్ మరెవరో కాదు.. త్రిష కృష్ణన్. గత ఏడాది ఎదురుదెబ్బలు తగిలినా, 2026లో రాబోయే రెండు భారీ సినిమాలపైనే ఆమె ఆశలన్నీ పెట్టుకుంది.వరుస పరాజయాలు.త్రిష గత ఏడాది నటించిన సినిమాల్లో అజిత్‌తో కలిసి చేసిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మినహా మిగిలినవి ఏవీ పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా భారీ అంచనాల మధ్య విడుదలైన అజిత్ 'విడాముయర్చి', అలాగే లోకనాయకుడు కమల్ హాసన్ తో కలిసి నటించిన 'థగ్ లైఫ్ఞ బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమయ్యాయి. కథ ఎంపికలో త్రిష తీసుకున్న జాగ్రత్తలు ఫలితాలను ఇవ్వకపోవడంతో ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ప్రస్తుతం కొత్తగా ఆమె అంగీకరించిన చిత్రాలు ఏవీ లేకపోవడం గమనార్హం. కేవలం గతంలో ఒప్పుకున్న ప్రాజెక్టులే ఇప్పుడు సెట్స్ మీద ఉన్నాయి.2026లో ఆ రెండు సినిమాలే..ప్రస్తుతం త్రిష చేతిలో ఉన్న చిత్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైనది మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తున్న 'విశ్వంభర'. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుని ప్రస్తుతం గ్రాఫిక్స్ పనులను జరుపుకుంటోంది. మార్చి నెలలో విడుదల కానున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం త్రిషకు తెలుగులో మళ్లీ పునర్వైభవం తీసుకువస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. దీనితో పాటు తమిళంలో సూర్యకు జంటగా నటించిన 'కరుప్పు' కూడా సమ్మర్ స్పెషల్‌గా రానుంది. ఈ రెండు భారీ చిత్రాలు హిట్ అయితేనే త్రిష మార్కెట్ మళ్లీ పుంజుకుంటుంది.వెబ్ సిరీస్ వైపు.సినమాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో త్రిష ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఒక వెబ్ సిరీస్‌లో నటిస్తున్నట్లు సమాచారం. అలాగే మరో రెండు కొత్త సినిమాల కోసం చర్చలు జరుగుతున్నాయి. 40 ఏళ్ల వయసు దాటిన తర్వాత కూడా అగ్ర హీరోల సరసన అవకాశాలు రావడం గొప్ప విషయమే అయినా, ఆ సినిమాలు విజయవంతం కావడం ఇప్పుడు ఆమె కెరీర్ మనుగడకు అత్యంత అవసరం.గత ఏడాది చేదు అనుభవాలను మిగిల్చినా, 2026లో రాబోయే చిత్రాలతో మళ్లీ నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆమె పట్టుదలతో ఉంది. జయాపజయాలు ఎవరి చేతుల్లోనూ ఉండవనేది నిజం. త్రిష వంటి అనుభవజ్ఞురాలైన నటికి ఈ కష్టకాలం కేవలం తాత్కాలికమే కావచ్చు. 'విశ్వంభర'లోని తన నటనతో ఆమె మళ్లీ ప్రేక్షకులను మెప్పిస్తుందో లేదో వేచి చూడాలి.

# వచ్చేది ఎంటర్‌టైన్మెంట్ సంక్రాంతి



'ఈసారి పండక్కి సరదా సరదాగా గోలచేద్దాం. మాతో పాటు వస్తున్న సినిమాలన్నీ వినోదాన్ని పంచేవే కావడం విశేషం. ఈ పండుగ ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ సంక్రాంతి అవుతుందని నా ప్రగాఢ నమ్మకం' అని అగ్ర హీరో రవితేజ అన్నారు. ఆయన కథనాయకుడిగా రూపొందిన 'భర్తమహాశయులకు విజ్ఞప్తి' చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 13న విడుదల కానున్నది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రవితేజ మాట్లాడారు.ఈ సినిమాలో భాగం కావడం పట్ల కథనాయికలు అషిక రంగనాథ్, డింపుల్ హయాతి ఆనందం వెలిబుచ్చారు. ఇది ఆద్యంతం వినోదాన్ని పంచే కుటుంబకథచిత్రమని దర్శకుడు కిశోర్ తిరుమల తెలిపారు. ఇంకా నిర్మాత సుధాకర్ చెరుకూరి కూడా మాట్లాడారు. ఇక ట్రైలర్ విషయానికొస్తే.. ఇదొక ఫ్యామిలీ ఫన్ రైడ్ అని తెలుస్తున్నది.ఫారిన్ టూర్‌లో అషికా రంగనాథ్‌ను రవితేజ కలవడం, ప్రేమ కలగడం, డింపుల్ హయాతితో కూడిన అతని వైవాహిక జీవితంలో ఊహించని మార్పులు సంభవించడం ఈ ట్రైలర్‌లో ఆసక్తిరేకెత్తిస్తున్న అంశాలు. ఇద్దరు స్త్రీలు, రెండు విభిన్నమైన ప్రశ్నల మధ్య నలిగిపోతున్న హీరో వినోదాత్మక భావోద్వేగ ప్రయాణం ఈ సినిమా అని ట్రైలర్ చెబుతున్నది. మొత్తంగా కామెడీ, డ్రామా, ఎమోషన్స్ కలబోతగా అనుబంధాల మధ్య సాగే గందరగోళంతో ఫ్యామిలీ ఆడియన్స్‌కి నచ్చే చక్కటి వినోభరిత చిత్రంగా ఈ సినిమా ఉంటుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది.

# గ్లోబల్ మూవీ ఫీల్‌ని అందిస్తుంది



హారర్ ఫాంటసీ జోనర్‌లో 'ది రాజాసాబ్' చిత్రాన్ని తెరకెక్కించాం. ప్రభాస్ క్యారెక్టర్ సరికొత్త పంథలో ఉంటుంది. అభిమానులు రెట్టింపు ఆనందాన్ని గుండెల్లో నింపుకొని థియేటర్ నుంచి బయటికొస్తారు' అన్నారు మారుతి. ఆయన దర్శకత్వంలో ప్రభాస్ కథనాయకుడిగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'ది రాజాసాబ్' ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు.ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'మూడేళ్ల క్రితం ఈ సినిమా జర్నీ మొదలైంది. మొదట హారర్ కామెడీ అనుకున్నాం. ఆ తర్వాత మరింత స్కేల్ పెంచి హారర్ ఫాంటసీగా మార్చాం. భారీ సెట్స్ నిర్మించాం. ఇప్పటివరకు ఇండియన్ సినిమాలో ఇంతటి భారీ స్థాయి హారర్ ఫాంటసీ మూవీ రాలేదు. సినిమాౖక్లైమాక్స్ ఘట్టాలు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మూవీ ఫీల్‌ని అందిస్తాయి. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా 100కోట్ల వసూళ్లను అంచనా వేస్తున్నాం' అన్నారు.ఈ సినిమా కోసం దర్శకుడు మారుతి ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించారని, దానికి తగినట్లే బీజీఎం అందించానని, పాటలన్నీ సూపర్‌హిట్ అయ్యాయని సంగీత దర్శకుడు తమన్ పేర్కొన్నారు. ప్రీమియర్స్ పడిన తర్వాత ప్రతీ ఒక్కరు ప్రభాస్ పర్‌ఫార్మెన్స్, మారుతి టేకింగ్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మేకింగ్ గురించే మాట్లాడుకుంటారని, అడ్వాన్స్ బుకింగ్ చూస్తుంటే గూజ్‌బంప్స్ వస్తున్నాయని క్రియేటివ్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథనాయికలు నిధి అగర్వాల్, రిద్ధికుమార్ కూడా మాట్లాడారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794